## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:117 | శనివారం నవంబర్ 22 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఐదేళ్లూ ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్యే..

### సీఎం మార్పుపై ప్రచారానికి డీకే శివకుమార్ తెర



కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వ మార్పు ప్రచారానికి ఎట్టకేలకు తెరపడింది. ముఖ్యమంత్రిగా ఐదేళ్లూ సిద్ధరామయ్యే కొనసాగుతారని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పష్టం చేశారు. తామంతా ఆయనకు సహకరిస్తామని వెల్లడించారు. ఈ మేరకు 'ఎక్స్' పోస్ట్‌తో క్లారిటీ ఇచ్చారు. (%ఖుతీఅఖ్ఘుఝ చీవఝం)
"మొత్తం 140 మంది శాసనసభ్యులు నా ఎమ్మెల్యేలే. గ్రూప్‌లు కట్టడం నా రక్తంలోనే లేదు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని సీఎం నిర్ణయించారు. మంత్రి కావాలని ప్రతిఒక్కరూ కోరుకుంటారు. ఈ క్రమంలోనే దిల్లీలోని హైకమాండ్‌తో వారు సమావేశం అవడం సాధారణమే. పేజీ 2లో ▶

## మమత లేఖ..

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గురువారం సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు లేఖ రాసి, SIR కార్యక్రమాన్ని నిలిపివేయాలని

### ఎక్స్ వేదికగా అమిత్‌షా కౌంటర్



2లో

- మమత ఆరోపణలు: తమ రాష్ట్రంలో SIR అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని, సరైన ప్రణాళిక, సమాచారం లేకుండా అధికారులు, పౌరులపై రుద్దుతున్నారని ఆరోపించారు.
- బలహీన ప్రాతిపదిక: బూత్ స్థాయి అధికారులు పని వేళల్లో ఓటర్లను కలవడం అసాధ్యమని, ఈ కసరత్తు బలహీన ప్రాతిపదికన సాగుతోందని మమత పేర్కొన్నారు.



- సంజీవని ప్రాజెక్టును జనవరి నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నారు.
- ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.
- తొలివిడతలో చేపట్టనున్న ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణంపై కూడా చర్చించారు.

# వైద్యారోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష..

## సంజీవని ప్రాజెక్టు అమలుపై ప్రణాళికలు

వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్సల్ హెల్త్ స్కీమ్‌పై చర్చించారు. సంజీవని ప్రాజెక్టును జనవరి నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. తొలివిడతలో చేపట్టనున్న ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణంపై కూడా చర్చించారు. విద్యార్థులు, ప్రజలు, సామాజిక ప్రయోజనం కోసం వీటిని ప్రభుత్వం పీపీపీ ప్రాతిపదికన నిర్మిస్తోంది. దీంతో బోధనాసుపత్రులు వేగంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

ఆక్వా రంగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఆశాకిరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యం

ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులకు, ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ సముద్ర తీరం, డెల్టా ప్రాంతం, సరస్సులు, రిజర్వాయర్లు మనల్ని బ్లూ ఎకానమీలో దేశంలోనే ముందు నిలిపాయని గుర్తుచేశారు. రాష్ట్ర జీఎస్డీపీలోనూ మత్స్య రంగానిదే అగ్ర వాటా అని పేర్కొన్నారు దీనికి మరింత మద్దతిచ్చేలా మత్స్యకారులకు, ఆక్వారైతులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని వెల్లడించారు. వేట నిషేధ సమయంలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద ఒక్కొక్కరికి రూ.20 వేలు ఆర్థిక సాయంగా ఇచ్చినట్లు తెలిపారు. గంగపుత్రులు కోరుకున్నట్టుగా 217 జీవో రద్దు చేసి సొసైటీలకే హక్కు కల్పించినట్లు వివరించారు. ఆక్వా రంగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఆశాకిరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.




## శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

- వరాహస్వామి దర్శనం
- ఆలయ అధికారుల స్వాగతం
- మంత్రితో కలిసి దర్శనం
- వేదాశీర్వచనం, తీర్థప్రసాదాల అందజేత

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం ఉదయం తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. పద్మావతి విశ్రాంతి భవనం నుంచి బయలుదేరి సంప్రదాయం ప్రకారం ముందుగా భూవరాహస్వామిని దర్శించుకున్నారు. పేజీ 2లో

## మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి: సీఎం చంద్రబాబు



2లో

## ఐబొమ్మ రవిపై 5 కేసులు నమోదు




2లో..

## దేశం గర్వించదగ్గ ఫిల్మ్ ఇండస్ట్రీ తెలంగాణలో ఉంది: గవర్నర్




హైదరాబాద్: ప్రసాద్ ఐమ్యాక్స్‌లో ఫిల్మ్ ఫెస్టివల్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. తెలంగాణ నార్త్‌ఈస్ట్ కనెక్ట్‌లో భాగంగా రెండు రోజుల పాటు ఈ ఫెస్టివల్ జరగనుంది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. ఈశాన్య రాష్ట్రాలు చాలా వైవిధ్యంతో కూడుకున్నవని అన్నారు. మణిపుర్, అస్సాంలో మంచి ఫిల్మ్ మేకర్స్ ఉన్నారని పేర్కొన్నారు. దేశం గర్వించదగ్గ ఇండస్ట్రీ తెలంగాణలో ఉందని కొనియాడారు.

## నన్ను అరెస్టు చేసే ధైర్యం ప్రభుత్వం చేయదు : కేటీఆర్



2లో

ఫార్ములా-ఈ కార్ కేసులో మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అనుమతించిన విషయం తెలిసిందే.

## క్రేన్ కూలి టీచర్ మృతి.. హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి

- మృతి వివరాలు: పాఠశాల లోపలికి వెళ్తున్న ఉపాధ్యాయురాలు జోష్నా భాయ్‌పై కూలిన క్రేన్ సామగ్రి పడింది. తీవ్రంగా గాయపడిన ఆమెను తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందారు.
- హోంమంత్రి స్పందన: హోంమంత్రి వంగలపూడి అనిత ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
- చర్యలు: అధికారులతో మాట్లాడి వివరాలు సేకరించారు మరియు ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు.



పాయకరావుపేట టౌన్: శ్లాబ్ సామగ్రి మోసుకెళ్లే క్రేన్ కూలి.. అనకాపల్లి జిల్లాలో ఆంగ్ల ఉపాధ్యాయురాలు జోష్నా భాయ్ మృతి చెందడం పట్ల హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. దీనిపై విచారణకు ఆదేశించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. పేజీ 2లో

## పందులు కుక్కల పట్ల మున్సిపల్ కమిషనర్ తక్షణమే చర్యలు తీసుకోవాలి

**-షేక్ రియాజ్ అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు**



యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.21)
జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ మొదటి వార్డులో పందుల పెంపకం జరుగుతుంది.అనేక రకాలైన పందులు మరియు కొన్ని రకాల జాతుల పందులను అర్బన్ కాలనీలో పెంచుతున్నారు మరియు విపరీతంగా కుక్కలు పెరిగిపోయి ప్రజలు నివసిస్తున్న ఇళ్లల్లోకి పందులు కుక్కలు వచ్చి అనేక రకాలుగా నష్టాన్ని కలిగిస్తున్నాయని,అనేక రకాలుగా అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయని,అనేకసార్లు మున్సిపల్ సిబ్బందికి మరియు మున్సిపల్ కమిషనర్ కి అనేకసార్లు అర్బన్ కాలనీ పందుల పెంపకం పై మరియు కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయని ప్రజలు మొరపెట్టుకున్న మున్సిపల్ సిబ్బంది పట్టించుకున్నది లేదని,ప్రజలకు ఏదైనా పెద్ద నష్టాన్ని కలిగిస్తే గాని మున్సిపల్ సిబ్బంది ఈ పందులు మరియు కుక్కల పట్ల చర్యలు తీసుకోదా అని అర్బన్ కాలనీ ప్రజల తరపు నుండి అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ ఆవేదన వ్యక్తం చేశారు.

## మున్సిపల్ కార్మికుల నూతన అధ్యక్షుడిగా మెరిగ దుర్గారావు



జనసముద్రం న్యూస్ నవంబర్ 22 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అల్వాల రవి
సూర్యాపేట జిల్లా మున్సిపల్ కార్మికుల నాలుగో మహాసభ హుజూర్నగర్ పట్టణంలో జరగనున్నాయి ఇట్టి కార్యక్రమం నూతన అధ్యక్షునిగా మేరీగా దుర్గారావు గారిని ఎన్నుకోవడం జరిగింది

## కూలడానికి ముందు తేజస్ చేసిన ప్రమాదకర విన్యాసం ఇదేనా..?



దుబాయ్: భారత వాయుసేనకు చెందిన తేలికపాటి యుద్ధ విమానం తేజస్ శుక్రవారం కుప్పకూలింది. దుబాయ్‌లో జరుగుతున్న అంతర్జాతీయ ఎయిర్‌షోలో విన్యాసాలు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో పైలట్ మృతిచెందినట్లు ప్రకటించింది. ప్రమాదానికి దారితీసిన కారణాలను పూర్తి స్థాయి విచారణ తర్వాతే తెలుస్తాయని వెల్లడించింది. ఈ ప్రమాద దృశ్యాలను వీక్షించిన విమానయానరంగ నిపుణులు దీనిపై స్పందించారు. ప్రాథమిక అంచనా ప్రకారం తేజస్ విమానం నేలను ఢీకొట్టడానికి ముందు "నెగెటివ్ G టర్న్' విన్యాసం చేస్తున్నట్లు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంతకీ ఏంటీ 'నెగెటివ్ G'.. ప్రమాదానికి ఇది ఎలా కారణమవుతుందో పరిశీలిస్తే..!

'నెగెటివ్ %+%' అంటే?

ఎయిర్ షో వీడియోల ప్రకారం లూప్ విన్యాసం పూర్తి చేసి విమానాన్ని తిరిగి సమతల స్థితికి తీసుకురావడానికి పైలట్ ప్రయత్నించినట్లు నిపుణులు చెబుతున్నారు. ఆ సమయంలోనే తేజస్ అకస్మాత్తుగా నేలకూలి ఉంటుందని అనుమానిస్తున్నారు. విమానయానంలో 'నెగెటివ్ G' అంటే సాధారణ గురుత్వాకర్షణకు వ్యతిరేక దిశలో విమానంపై, అలాగే దానిలోని వస్తువులపై పనిచేసే బలాలు. విన్యాసాలు చేసేటప్పుడు, అకస్మాత్తుగా కిందకి దిగేటప్పుడు లేదా గాలిలో తీవ్రమైన అలజడి ఉన్నప్పుడు ఈ బలాల ప్రభావం ఉంటుంది. దీని ఫలితంగా పైలట్ లేదా వస్తువుల బరువు తగ్గినట్లుగా అనిపిస్తుంది. అప్పుడు పైలట్‌పై సీటు నుంచి పైకి నెట్టివేసే బలం పనిచేస్తుంది. సాధారణ విమానయానంలో లిఫ్ట్ బలం పైకి పనిచేస్తుంది. కానీ 'నెగెటివ్ G' విన్యాసాల్లో కిందికి పనిచేస్తుంది. అందువల్ల, విమానం కిందికి వెళ్లకుండా దాన్ని పైకి నిలబెట్టడానికి పైలట్ ప్రయత్నిస్తారు.

### అపాయకరమైన పరిణామాలు

'నెగెటివ్ G' బలాలను సరిగ్గా నియంత్రించలేకపోతే పైలట్‌కు రక్త ప్రసరణ తల వైపు ఎక్కువగా జరుగుతుంది. దీంతో అయోమయస్థితిలోకి వెళ్లడం లేదా స్పృహ కోల్పోవడం వంటివి సంభవించవచ్చు. ఈ బలాల ప్రభావాన్ని నియంత్రించడానికి, తట్టుకోవడానికి పైలట్లకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు.
కూలిపోయిన LCA తేజస్ తమిళనాడులోని సూలూరు స్క్వాడ్రన్‌కు చెందినది. 2016 నుంచి సర్వీసులో ఉంది. ఇటీవల కాలంలో మిగ్-21 విమానాలను తొలగించిన తరువాత తేజస్‌ను IAF తమ తదుపరి ప్రధాన యుద్ధ విమానంగా భావిస్తోంది. దీనికి IAF లో అత్యుత్తమ భద్రతా రికార్డు ఉంది.

రూపకల్పనలో ప్రత్యేకత

తేజస్ విమానాన్ని వేగంగా దిశను మార్చుకునేలా రూపొందించారు. అందువల్ల దాని రూపకల్పన స్వతహాగా అస్థిరంగా ఉంటుంది. దీని కారణంగానే, తీవ్రమైన 'నెగెటివ్ G' వంటి విన్యాసాల సమయంలో నియంత్రణ కోల్పోయే అవకాశం ఉంది. దాన్ని కంట్రోల్ చేయడానికి అత్యాధునిక ఫ్లై-బై-వైర్ వ్యవస్థను దీంట్లో అమర్చారు.

## నన్ను అరెస్టు చేసే ధైర్యం ప్రభుత్వం చేయదు : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఫార్ములా-ఈ కార్ కేసులో మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (%ఖు=%) ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అనుమతించిన విషయం తెలిసిందే. దీనిపై కేటీఆర్ స్పందించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు.

**లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం..**

"ఈ కేసులో ఏమీ లేదన్న విషయం అందరికీ తెలుసు. నన్ను అరెస్టు చేసే ధైర్యం ప్రభుత్వం చేయదు. ఫార్ములా-ఈ కార్ కేసులో తప్పు చేయలేదని వంద సార్లు చెప్పా. లై డిటెక్టర్ పరీక్షకు కూడా సిద్ధం. రాష్ట్రంలో కాంగ్రెస్, భాజపా జాయింట్ వెంచర్ ప్రభుత్వం నడుస్తోంది. దేశంలోనే ఇంత అక్రమ బంధం ఎక్కడా ఉండదు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే పరువు పోతుందని రాజీనామాకు అవకాశం ఇస్తున్నారు. దానం నాగేందర్‌తో రాజీనామా చేయిస్తారు. దానంతో రాజీనామా చేయిస్తామని మావాళ్లతో అన్నారు. సాంకేతిక సాకులతో కడియం శ్రీహరిని కాపాడే అవకాశం ఉందేమోనని చూస్తున్నారు" అని కేటీఆర్ అన్నారు.

**పెద్ద భూకుంభకోణానికి తెరలేపారు..**

"పదేళ్లు నేను మంత్రిగా ఉన్నప్పుడు భూముల కోసం చాలా మంది వచ్చారు. డబ్బులు ఇస్తామన్నా కూడా భూమార్పిడికి మేం అంగీకరించలేదు. ఇవాళ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పెద్ద భూకుంభకోణానికి తెరలేపింది. దీనికి కేబినెట్‌లో ఆమోదం తెలిపారు. అజమాబాద్ భూముల క్రమబద్ధీకరణకు చట్టం తీసుకొచ్చాం. వంద శాతం రుసుముతో క్రమబద్ధీకరణకు అవకాశం ఇచ్చాం. ఇతరుల చేతిలో ఉంటే 200 శాతం రుసుము పెట్టాం. ప్రభుత్వం ఇప్పుడు చౌకగా భూములు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోంది. 9,292 ఎకరాలు ఎవరి సొత్తు అని సంతర్పణ చేస్తున్నారు?ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. 30 శాతం డబ్బులు చెల్లిస్తే క్రమబద్ధీకరణ చేస్తామంటున్నారు.
భూముల విషయంలో న్యాయ పోరాటం చేస్తాం. కొనేవారు కూడా చిక్కుల్లో పడతారు జాగ్రత్త. భవిష్యత్‌లో వచ్చేది మా ప్రభుత్వమే. రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలో చిక్కితే కొనుగోలుదారులు నష్టపోతారు. %దీ=ా% హయాంలో ఇలాంటివి ఎప్పుడూ చేయలేదు. అధికారంలోకి వచ్చాక బాధ్యులను వదిలిపెట్టబోం. ఇది రూ.5 లక్షల కోట్ల విలువైన భూకుంభకోణం. రూ.50 వేల కోట్లు వెనకేసుకోవాలని రేవంత్ చూస్తున్నారు. భాజపా నేతలు కూడా ఈ భూకుంభకోణాన్ని అడ్డుకోవాలి" అని కేటీఆర్ అన్నారు.

## ఐబొమ్మ రవిపై 5 కేసులు నమోదు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సినిమాల పైరసీ వ్యవహారంలో ఐబొమ్మ రవిపై పోలీసులు 5 కేసులు నమోదు చేశారు. పైరసీ సెల్ ఇచ్చిన ఫిర్యాదుతో ఒక కేసు నమోద చేయగా.. ప్రస్తుతం ఈ కేసులో అతడిని పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నారు. బెట్టింగ్ యాప్ ప్రమోషనల్ వ్యవహారంలో కూడా ఇతడిపై కేసు నమోదైంది. సినీ దర్మకులు ఇచ్చిన ఫిర్యాదులపై కూడా కేసులు నమోదయ్యాయి.
మరోవైపు ఐదు రోజుల కస్టడీలో భాగంగా రెండో రోజు ఐబొమ్మ రవిని సైబర్ క్రైమ్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. పైరసీ వ్యవహారంలో అతడికి ఎవరు సహకరించారు..? అతడి వెనక ఎవరెవరు ఉన్నారు..? లేదా ఒక్కడే ఈ వ్యవహారం నడిపాడా..? ఇలా పలు కోణాల్లో పోలీసులు విచారిస్తున్నారు. అతడికి సాంకేతిక సహకారం ఎవరు ఇచ్చారన్న విషయంపై కూడా లోతుగా ఆరా తీస్తున్నారు.

## 122 రైల్వేస్టేషన్లలో స్విగ్గీ 'ఫుడ్ ఆన్ ట్రైన్' సేవలు




ముంబయి: స్విగ్గీ తన 'ఫుడ్ ఆన్ ట్రైన్' సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. దేశవ్యాప్తంగా 122 స్టేషన్లలో ఈ సర్వీస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. ప్రయాణికుల నుంచి మంచి స్పందన రావడంతో ఈ సేవలను మరిన్ని స్టేషన్లకు విస్తరించినట్లు పేర్కొంది. ఇప్పటి వరకు 24 గంటల ముందే ఇచ్చే ప్రీ-ఆర్డర్ సదుపాయాన్ని ఇప్పుడు 96 గంటలకు.. అంటే 4 రోజులకు పెంచింది. దీంతో కస్టమర్లు ప్రయాణానికి ముందే తమకు నచ్చిన ఆహారాన్ని ఆర్డర్ చేసుకోవచ్చని స్విగ్గీ తెలిపింది.
గూగుల్ 'నానో బనానా ప్రో'.. క్షణాల్లోనే స్టూడియో స్థాయి విజువల్స్
కొత్తగా ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం, తమిళనాడులో మధురై, రాజస్థాన్‌లో అల్వార్, కేరళలో కోజికోడ్, ఒడిశాలో ఖుర్దా రోడ్, కర్ణాటకలో యశ్వంత్‌పుర్, ఉత్తర్‌ప్రదేశ్‌లో గోండా తదితర స్టేషన్లను చేర్చారు. ఇటీవల పండగ సీజన్‌లో ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభించిందని కంపెనీ తెలిపింది. '122 స్టేషన్ల వరకు మా నెట్‌వర్క్ పెంచడంతో పాటు ప్రీ-బుకింగ్ విండోను 4 రోజులకు పెంచాం. దీంతో ప్రయాణికులు ముందుగానే ప్లాన్ చేసుకుని స్థానిక రుచులను ఆనందించే ఆస్కారం ఉంటుంది' అని స్విగ్గీ ఫుడ్ స్ట్రాటజీ, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్, కొత్త ఆవిష్కరణల వైస్ ప్రెసిడెంట్ దీపక్ మాలో ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్పీకర్‌ను కలిసిన కడియం శ్రీహరి

హైదరాబాద్: ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిశారు. ఈ నెల 23



లోపు పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై వివరణ ఇవ్వాలని స్పీకర్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆయన కలిశారు.
పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులకు సమాధానాలు ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 23వ తేదీలోగా సమాధానాలను అఫిడవిట్ రూపంలో స్పీకర్ కార్యాలయంలో అందజేయాలని వాటిలో సూచించారు.
గత ఆగస్టులో ఫిర్యాదులొచ్చిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. వారిలో దానం, కడియం మినహా మిగిలిన ఎనిమిది మంది తమ సమాధానాలను అఫిడవిట్ రూపంలో అసెంబ్లీ కార్యదర్శికి దాఖలు చేశారు.

# మమత లేఖ..

## ఎక్స్ వేదికగా అమిత్‌షా కౌంటర్

మొదటి పేజీ తరువాయి

**బీజేపీ ప్రతిస్పందన: మమత మోసపూరితంగా సృష్టించుకున్న ఓటు బ్యాంకును కాపాడుకోవడానికే ఆరాటపడుతున్నారని, నాటకీయతకు దిగుతున్నారని బీజేపీ విమర్శించింది.**

కొన్ని రాష్ట్రాలు చొరబాటుదారుల్ని రక్షించే ప్రయత్నం చేస్తున్నాయని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా విమర్శించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నిలిపివేయాలంటూ వస్తోన్న డిమాండ్ల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."చొరబాటుదారుల్ని అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకం. అంతేగాకుండా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించేందుకు ఆ చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉంది. కొన్ని రాజకీయ పార్టీలు వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయి. అందుకే ఎన్నికల సంఘం చేపట్టిన సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్నాయి" అని అమిత్ షా (%ూఎఱ్ రాష్ట్రుష్ట్ర%) ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే ఇక్కడ ఏ పార్టీ, రాష్ట్రం పేరును ఆయన ప్రస్తావించలేదు. కానీ.. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గురువారం సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు లేఖ రాసిన నేపథ్యంలోనే భాజపా అగ్రనేత నుంచి స్పందన రావడం గమనార్హం.
ఎక్కడ కృషి ఉంటుందో.. అక్కడే ఫలితం: డీకే పోస్ట్‌కు అర్థమేంటో..?
ఇక తాను రాసిన లేఖలో ఎస్ఐఆర్ గురించి మమత విమర్శలు చేశారు. ఆ సవరణ తమ రాష్ట్రంలో అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని ఆరోపించారు. కనీస సన్నద్ధత, తగినంత ప్రణాళిక, స్పష్టమైన సమాచారం లేకుండా ఎన్నికల సంఘం అధికారులు, పౌరులపై ఎస్ఐఆర్ రుద్దుతోందన్నారు. బూత్ స్థాయి అధికారులు పని వేళల్లో ఓటర్లను కలవడం అసాధ్యమని, ఈ కసరత్తు అత్యంత బలహీన ప్రాతిపదికన సాగుతోందనడానికి ఇది నిదర్శనమని మమత తెలిపారు. ఎస్ఐఆర్‌లో పాల్గొంటున్న అధికారులు అసాధారణ పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఈ లేఖపై భాజపా స్పందించింది. మోసపూరితంగా సృష్టించుకున్న ఓటు బ్యాంకును కాపాడుకోవడానికే మమత ఆరాట పడుతున్నారని, నాటకీయతకు దిగుతున్నారని దుయ్యబట్టింది.

## శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి

అక్కడి నుంచి ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్రపతిని టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సాదరంగా అహ్వానించగా, అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి నమస్కరించిన అనంతరం ఆమె స్వామివారిని దర్శించుకున్నారు. రాష్ట్రపతి వెంట రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఉన్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో ఆమెకు వేదాశీర్వచనం అందించారు. ఛైర్మన్, ఈవో స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు, టీటీడీ 2026 క్యాలెండర్, డైరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, జానకి దేవి, భాను ప్రకాష్ రెడ్డి, సివిఎస్‌వో మురళీకృష్ణ, కలెక్టర్ వేంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లూ ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్యే..

మొదటి పేజీ తరువాయి

అది వారు హక్కు కూడా..! అధిష్ఠానం వద్దకు వెళ్లొద్దని మేం వారిని ఆపలేం కదా..! ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సీఎం చెప్పారు. ఆయనకు మేమంతా అభినందనలు తెలియజేస్తున్నాం. ఆయనతో కలిసి పనిచేస్తాం. సీఎం అయినా.. నేనైనా పదే పదే చెప్పేది ఒక్కటే.. హైకమాండ్ ఆదేశాలకు మేం కట్టుబడి ఉంటాం" అని డీకే శివకుమార్ తన పోస్టులో రాసుకొచ్చారు.

**మళ్లీ మాదే అధికారం!**

2023లో జరిగిన కర్ణాటక విధానసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్.. గద్దెనెక్కిన నాటి నుంచీ రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని ప్రచారంలో ఉంది. గురువారంతో సిద్ధరామయ్య నేతృత్వంలోని సర్కారుకు రెండున్నరేళ్లు నిండాయి. దీంతో రాజకీయం వేడెక్కింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మద్దతుదారులు ఒక్కొక్కరుగా దిల్లీకి వెళ్లడంతో ఈ ప్రచారం మరింత జోరందుకుంది. సీఎంగా శివకుమార్‌ను పగ్గాలు ఇవ్వాలని ఆయన మద్దతుదారులు హైకమాండ్‌ను అభ్యర్థించినట్లు కూడా వార్తలు వచ్చాయి.
అయితే, అధికార పంపిణీ అంశాన్ని మొదటి నుంచీ తోసిపుచ్చుతున్న సిద్ధరామయ్య.. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని పలుమార్లు బహిరంగంగానే చెప్పారు. ఎమ్మెల్యేల్లో అత్యధికుల మద్దతు తనకే ఉందని అన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల దిల్లీ వెళ్లిన సిద్ధరామయ్య.. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలతో వేర్వేరుగా సమావేశమై మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఇవ్వాలని కోరారు. క్యాబినెట్‌లో మార్పులు చేస్తే అసంతృప్తులను బుజ్జగించొచ్చని సీఎం భావించారు. ఇందుకు హైకమాండ్ నుంచి కూడా అంగీకారం లభించినట్లు సమాచారం.

## క్రేన్ కూలి టీచర్ మృతి.. హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి

మొదటి పేజీ తరువాయి

కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలంలోని రాజానగరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన ప్రమాదంలో ఉపాధ్యాయురాలు దుర్మరణం చెందారు. పాఠశాల ఆవరణలో కళావేదిక నిర్మాణం జరుగుతోంది. దీనికి శ్లాబ్ వేసేందుకు క్రేన్ సాయంతో సామగ్రి పైభాగానికి తరలిస్తున్నారు. ఇదే సమయంలో క్రేన్ కూలి.. పాఠశాల లోపలికి వెళ్తున్న ఆంగ్ల ఉపాధ్యాయురాలు జోష్నా భాయ్(45)పై సామగ్రి పడింది. గాయపడిన ఆమెను హుటాహుటిన తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యలోనే ఆమె మృతి చెందారు.

## మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

అమరావతి: టిడ్కో, గృహనిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు స్పష్టం చేశారు. ప్రతి 3 నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఉగాది నాటికి 5 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అప్పగించాలన్నారు. లబ్ధిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వ కక్షసాధింపుతో నిలిపివేసిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ బిల్లులు వచ్చేలా కేంద్రంతో సంప్రదించాలని సీఎం సూచించారు.

# వయోవృద్ధుల సంక్షేమ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 21, 2025:





వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మంచిర్యా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ (ఐఏఎస్) అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝూ, డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వయోవృద్ధులకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టంపై వృద్ధులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదుదారులకు రక్షణ కల్పించడానికి ఎవరూ లేని పక్షంలో ఓల్డ్ ఏజ్ హోమ్స్/ స్వచ్ఛంధ సంస్థల సహాయంతో సంరక్షించడం జరుగుతుందని, ట్రిబ్యునల్ లో దరఖాస్తు చేసుకున్న వారికి సహాయం అందించడం జరుగుతుందని, వయోవృద్ధుల దరఖాస్తులను పోలీసు, రెవెన్యూ సిబ్బంది సానుకూల దృష్టితో చూడవలసిన అవసరం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం సంబంధించిన విధివిధానాలు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వయోవృద్ధులు త్సేఎన్ఎంఎంఎం వెబ్సైట్ ద్వారా వారి సంరక్షణకు సంబంధించిన దరఖాస్తు, ట్రిబ్యునల్ కు అప్పీలు, ఎవిక్షన్ ఆర్డర్, అప్పిలేట్ అథారిటీకి దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ వెబ్సైట్ ద్వారా సీనియర్ సిటిజన్స్ యాక్ట్ చట్టాన్ని డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. వయావృద్ధులు శారీరకంగా, మానసికంగా కలిగే ఇబ్బందులను ఫిర్యాదు చేయవచ్చని, రెవెన్యూ, పోలీస్, సంక్షేమ శాఖల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబార్ కిషోర్ జా(ఐపీఎస్) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వయోవృద్ధుల సంరక్షణ కొరకు అనేక చర్యలు తీసుకుంటుందని, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టంపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, తద్వారా ప్రభుత్వ సేవలు వినియోగించుకోవచ్చు అని తెలిపారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే డబ్బులను ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఖర్చు చేయాలని, ఏదైనా సలహాలు సూచనల కొరకు అధికారులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని తెలిపారు. తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం జాతీయస్థాయిలో జల సంరక్షణలో భాగంగా అవార్డు పొందిన జిల్లా కలెక్టర్ ను తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. వయోవృద్ధులను సత్కరించారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి టి. కృష్ణమూర్తిఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లా కలెక్టర్ పై ప్రత్యేక పాట పాడి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తేమశాతం పేరుతో పత్తి రైతులను వేధిస్తున్న ప్రభుత్వం

**•డేగలమడుగు మంజీత్ కాటన్ మిల్లును పరిశీలించిన సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**
**•దళారుల చేతుల్లో కొనుగోలు కేంద్రాలు**

జనసముద్రం న్యూస్ నవంబర్:21



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ శుక్రవారం పత్తి కొనుగోలు కేంద్రాల్లో 12% శాతం తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దని ఎకరానికి ఏడు క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేయాలనే నిబంధన ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సుజాతనగర్ చండ్రుగొండ అన్నపురెడ్డిపల్లి జూలూరుపాడు మండల కమిటీల సిపిఎం బృందం డేగల మడుగు మంజీత్ కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించింది ఈ సందర్భంగా పత్తి కొనుగోలు కేంద్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు రైతులు కొనుగోలు కేంద్రంలో 12% తేమ పేరుతో కొనుగోలు చేస్తున్నారని తేమ ఎక్కువగా ఉంటే వెనక్కి పంపిస్తున్నారని ఒక ఎకరానికి ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేస్తున్నారని క్వింటా పత్తి ధర 7,800 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని సిపిఎం నాయకత్వానికి తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో దళారీల జోక్యాన్ని నివారించాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతుల నుంచి నేరుగా పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు తేమ శాతం 12నుండి20% శాతానికి పెంచాలని ఎకరానికి 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయాలని క్వింటా పత్తి ధర10, 000 పది వేల రూపాయలు వరకు పెంచాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం తుపాను వల్ల తడిసిన పత్తిని కొనుగోలు చేస్తామని చెప్పి తేమ శాతం పేరుతో రైతులను వెనక్కి పంపడం సరియైనది కాదని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపారులు దళారులు తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు దీంతో పత్తి రైతులు అప్పుల పాలవుతున్నారన్నారని ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు కొనుగోలు కేంద్రాల్లో సామాన్య రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యాసా నరేష్ చండ్రుగొండ అన్నపురెడ్డిపల్లి మండల కార్యదర్శులు పెద్దిన్ని వేణు జంగిలి వెంకటరత్నం సుజాతనగర్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట్రాల తిరుపతిరావు గండమాల భాస్కర్ నల్లగొప్పు పుల్లయ్య కొండె కృష్ణ బాలు వెంకటేశ్వర్లు చింతల శ్రీనివాసరావు చల్లా ఏడుకొండలు చల్లపల్లి రాజా తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

వెల్దండ,నవంబర్,22(జనసముద్రం న్యూస్)



ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా వెల్దండ స్థానిక గ్రామ ముదిరాజ్ సంఘం కార్యాలయంలో ముదిరాజ్ సంఘం నాయకులు తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలను జరిపి, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ జండా ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ. ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ-ఏ ల్లోకి మార్చాలని, సుప్రీంకోర్టు ఆదేశాలనుసారం తెలంగాణ బిసి కమిషన్ తగిన అదేశాలను జారీ చేసి ముదిరాజ్లకు న్యాయం చేయాలని కోరారు. ముదిరాజుల సంఖ్య పరంగా అభివృద్ధి కోసం బడ్జెట్లో 20,000 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మత్స్యశాఖకు 3000 వేల కోట్ల రూపాయలను కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని తెలిపారు. 50ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ వృద్ధాప్య మత్స్యకార అభయహస్తం ప్రారంభించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకారుల డైరెక్టర్ క్యాసరపు వెంకయ్య ముదిరాజ్, జిల్లా నాయకులు బయ్య మల్లయ్య, పిల్లి దేవేందర్ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బాదేపల్లి మల్లేష్ ,ముదిరాజ్ మహాసభ మండల యూత్ అధ్యక్షుడు బొక్కల శ్రీనివాస్,నాయకులు రంగరాతి శ్రీశైలం , మారేపల్లి శ్రీనివాస్ ,సదమోని బాలక

# బాల్య వివాహా రహిత సమాజం కోసం అవగాహన కార్యక్రమం

జగిత్యాల నవంబర్ 21 జన సముద్రం జిల్లా ప్రతినిధి





జగిత్యాల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్ ) లో ఈరోజు బాల్యవివాహాల పై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో(జిల్లా బాలల పరిరక్షణ విభాగం,జిల్లా మహిళా సాధికారత కేంద్రం,నుండి ఉద్యోగులు) బాల్య వివాహాల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పాఠశాలల్లోని విద్యార్థులకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.చిన్న వయసులో వివాహం చేయడం వల్ల అమ్మాయిలు మానసికంగా బలహీనపడతారన్నారు. బాల్య వివాహాల వల్ల శారీరకంగా జరిగే అనర్థాల పై అవగాహన కల్పించారు.బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి వివరించడం జరిగింది. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి తెలియజేయాలని టోల్ ఫ్రీ నెంబర్స్ 181, 14567, 1930,పోక్సో చట్టం గురించి వివరించారు.బైక్ కావాలా భవిష్యత్తులో ఇలా పైకి ఎదగాలి అనే విషయాలు సూచించారు,చిన్న వయసులో ఎవరికి వివాహం చేయకూడదని చేస్తే వారిని చట్ట ప్రకారం ఎలా శిక్షిస్తారో తెలియజేసి పోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో యం.సురేష్ (ప్రొటెక్షన్ ఆఫీసర్ బాలల పరిరక్షణ విభాగం),అశ్విని డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ (మహిళా సాధికారత కేంద్రం),పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పి.సూర్య ప్రకాష్,పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద్ రావు, పాఠశాలల సిబ్బంది,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మారం మండలం లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీ సీజ్

**•అక్రమ ఇసుక రవాణా పై కఠిన చర్యలు... మైన్స్ జియాలజి శాఖ సహయ సంచాలకులు పి. శ్రీనివాస్**

జన సముద్రం న్యూస్ : నవంబర్ 21( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)



అక్రమ ఇసుక రవాణా చేసే వారి పట్ల అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని మైన్స్ అండ్ జియాలజి శాఖ సహాయ సంచాలకులు పి. శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ధర్మారం మండలంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీ ను పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని అన్నారు. లారీ తో పాటు బ్రెజా కార్ సీజ్ చేసి ధర్మారం పోలీస్ స్టేషన్ కు అప్పగించామని అన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా కు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని, నిబంధనలకు లోబడి అనుమతి ఉన్న వారు మాత్రమే ఇసుక రవాణా చేయాలని ఆయన స్పష్టం చేశారు.

# బీసీ ప్రజలను మోసం చేసే కుట్ర జరుగుతుంది

**•బీసీ ప్రజలను నయవంచన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**
**•ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు**

ఎల్కతుర్తి, నవంబర్ 21(జనసముద్రం)




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధ మవుతున్నట్లు ప్రకటించడం, బీసీ ప్రజలను మోసం చేసే కుట్రలో భాగమేనని ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు విమర్శించారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.బీసీ విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు ప్రభుత్వం ఎలాంటి చిత్తశుద్ధి చూపలేదని ఆయన ఆక్షేపించారు. రాష్ట్ర అఖిలపక్ష నాయకులు కలిసి కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం ఈ దిశగా ప్రయత్నించకపోవడం దురదృష్టకరమన్నారు.డిసెంబర్లో జరగబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పార్టీల ఎంపీలు, అలాగే కేంద్రంలోని ఇండియా కూటమి ఎంపీలు కలిసి పార్లమెంట్లో పోరాటం చేస్తే 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపుదలను సాధించడం సాధ్యమని బొంకూరి రాజు అభిప్రాయపడ్డారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టకుండా స్థానిక సంస్థల ఎన్నికలపై మాత్రమే దృష్టి పెట్టడం, బీసీ వర్గాలను నయవంచన చేయడమేనని ఆయన మండిపడ్డారు. వెంటనే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

42 శాతం రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించేందుకు వాటిని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి, ఆ తరువాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని బొంకూరి రాజు స్పష్టం చేశారు.

# శ్రీను గురు స్వామి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఇరుముడి మహెూత్సవం





హుజూర్నగర్ లో ఈరోజు లక్ష్మినరసింహ స్వాములు భక్తిశ్రద్ధలతో పూలమాలలతో పూజలు చేసి అభిషేకాలు చేసినారు 41 రోజు దీక్ష చేసి కార్తీక మాసంలో పూజలు చేసి ఇరుముడి కట్టుకొని మట్టపల్లికి పాదయాత్రగా బయలుదేరిన లక్ష్మి నరసింహ స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గురుస్వామి గోసుల శ్రీను లక్ష్మి వరికూటి శ్రీను భాగ్యలక్ష్మి రాచకొండ చంద్రశేఖర్ తుళ్లూరి వీరనారాయణ బండి సుధాకర్ సిహెచ్ రవీందర్ అలవాల రవికుమార్

# శివగంగా పుణ్యక్షేత్రంలో కవిత ప్రత్యేక పూజలు..



జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి:

మహేశ్వరంలో ప్రసిద్ధిగాంచిన శివగంగ దేవాలయంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత శ్రీ రాజరాజేశ్వరి స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమావాస్య, కార్తీక మాసం చివరి రోజు కావడంతో ఆమె ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. దేవాలయం ప్రాంగణం వద్ద కవితకు జాగృతి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. మహేశ్వరంలో యువ నాయకుడు కర్నాటి చంద్రకాంత్ నేతృత్వంలో కవితకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందుగుల సత్యనారాయణ, పల్నాటి నరేష్ నేత, నియోజకవర్గం యువ నాయకుడు కర్నాటి చంద్రకాంత్ తెలంగాణ జాగృతి నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది ,

- పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ,

జన సముద్రం న్యూస్ నవంబర్ 21, 2025

తెలంగాణ రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా కృషి చేస్తుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని దండేపల్లి మండల కేంద్రంలో గల వెంకటేశ్వర కాటన్ మిల్లు లో సి సి ఐ ద్వారా చేపట్టిన పత్తి కొనుగోలు ప్రక్రియను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎకరానికి 14 నుండి 16 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ప్రభుత్వ నిబంధనలలో పేర్కొన్న 7 క్వింటాళ్ల అంశాన్ని సడలించి రైతులు ముందుగా నమోదు చేసుకున్న ప్రకారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సి.ఎం.డి. తో మాట్లాడి ఎల్ 1, ఎల్2, ఎల్3 అంశాలకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో కేటాయించిన 10





కొనుగోలు కేంద్రాలలో 6 కేంద్రాలు ప్రారంభించబడి కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతిరోజు 4 నుండి 5 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసారి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సి సి ఐ కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ సంవత్సరం క్వింటాల్ పత్తికి 8 వేల 110 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా అవాస్తవ ప్రచారాన్ని మానుకొని రైతు సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా 7 క్వింటాళ్ల అంశాన్ని పరిశీలించి రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసే దిశగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అధిక దిగుబడి సాధించిన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసి ధ్రువీకరించుకోవాలని, పంట ఉత్పత్తి ఆధారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో చెన్నూర్, లక్షెట్టిపేట, బెల్లంపల్లి ప్రాంతాలలో కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, జైపూర్ ప్రాంతంలో కొనుగోలు ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతులకు లబ్ధి చేకూరేలా పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని, కౌలు రైతులు తమ పట్టాదారుల సమన్వయంతో వ్యవసాయ విస్తరణాధికారుల వద్ద వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ధృవపత్రాలు జారీ చేసే సమయంలో అధికారులు జాగ్రత్త వహించాలని, వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే టి. ఆర్. జారీచేసి పత్తి కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత సమయానికి కొనుగోలు కేంద్రాలకు నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని తీసుకువచ్చే విధంగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా , అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామిదేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఆరంభం..

- మహాత్మానగర్లో శ్రీ అయ్యప్ప స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ఊరేగింపు..
- ప్రతిష్ట మహోత్సవ వేడుకల కోసం విచ్చేసిన శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి

జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్21

తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్( ఎల్ ఎం డి) గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ పుణ్యక్షేత్ర ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు శుక్రవారం రోజున కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీ అయ్యప్ప స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో భాగంగా శాస్త్రోక్తకంగా పూజలు నిర్వహించి , ఆయా విగ్రహాలతో మహాత్మా నగర్ గ్రామంలో భారీ ఊరేగింపు చేపట్టారు. అయ్యప్ప నామ స్మరణతో , అశేష సంఖ్యలో తరలివచ్చిన



భక్తజనుల సందడి మధ్య దేవత విగ్రహాల ఊరేగింపు కన్నుల పండుగగా కొనసాగింది. అలాగే శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్ఠా మహాకుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున ఉదయం 8:30 గంటల నుండి మంగళ వాయిద్యము, చతుర్వేదముల స్వస్తి, పుణ్యాహవాచనము, ఆచార్యాది రుత్విక్ వర్ణములు, యజ్ఞశాల ప్రవేశము, యజ్ఞశాల సంస్కారము, నవగ్రహ, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవతా స్థాపనములు, హోమ కుండ సంస్కారము, అగ్ని ప్రతిష్ట ప్రధాన దేవతా హోమములు, సాయంత్రం 4:30 గంటల నుండి గణపతి, నవగ్రహ, ప్రధాన దేవత మూర్తుల, మూల మంత్ర వాహనములు, పంచగవ్యాధి వాసపూర్వక జలాధివాసము, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగముల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ విద్యారణ భారతీయ స్వామి ప్రతిష్ట మహోత్సవ వేడుకల కోసం శుక్రవారం మధ్యాహ్నం మహాత్మ నగర్ విచ్చేశారు. శుక్రవారం రోజున ప్రారంభమైన వైధిక కార్యక్రమాలు వేదమూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. గురు స్వామి కావేటి పరమేశ్వర స్వామి , ఆలయ కమిటీ నిర్వాహకులు , అయ్యప్ప భక్తులు , మహాత్మ నగర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల కోసం తరలివచ్చిన అయ్యప్ప భక్తులు, ప్రజలకు అన్న ప్రసాద వితరణ , అల్పాహారం ఏర్పాటు చేశారు.

## మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో సత్తా చాటిన మాటూరు చిన్నారులు

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..



జన విజ్ఞాన వేదిక ఖమ్మం వారి ఆధ్వర్యంలో మధిర మండల స్థాయిలో ఈరోజు మధిర ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిపిఎస్ నందు నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ నందు మాటూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ మీడియం విభాగం నందు ప్రథమ స్థానం, తెలుగు మీడియం విభాగం నందు ద్వితీయ స్థానం సాధించడం జరిగింది.

మండల స్థాయిలో రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 21



శుక్రవారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శేడ్, ముగ్దంపూర్, చామనపల్లి, నగునూరు జూబ్లీ నగర్,కరీంనగర్ అర్బన్ మండలంలోని తీగల గుట్టపల్లి, ఆరేపల్లి కొత్తపల్లి మండలంలోని కొత్తపల్లి, మల్కాపూర్, చింతకుంట గ్రామాలలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న 433 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను జిల్లా విద్యాధికారి ఎస్ మొండయ్య చేతుల మీదుగా మరియు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేతుల మీద విద్యార్థులకు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ చింతకుంట లో జిల్లా విద్యాధికారి ఎస్ మొండయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదవడం వల్ల విషయ పరిజ్ఞానం పెరుగుతుందని,చదివినటువంటి విషయాన్ని నోట్బుక్ లో రాయడం వల్ల ఎక్కువ కాలం గుర్తుంటుందని, చేతిరాత కుదురుతదని తెలియజేశారు. మీరు కూడా బాగా చదివి ఉన్నత స్థాయి చేరుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మధురమ్మ ట్రస్ట్ అందించిన పరీక్ష ప్యాడ్ లను చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరము ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ సెక్టార్లలో విద్యార్థులకు పదివేల పరీక్ష ప్యాడ్లు అందించడం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ డి సురేష్ బాబు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గోనె కాపు రెడ్డి సంఘం అధ్యక్షునికి ఆత్మీయ సన్మానం



జగిత్యాల నవంబర్ 21 జన సముద్రం జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా రాయికల్ లోని గోనె కాపు సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైనా కుంభాల శ్రీనివాస్ రెడ్డిని పీఆర్టీయు టీఎస్ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు.పూల దండ వేసి సాల్వలతో సన్మానించారు.జిల్లా అధ్యక్షులు ఆనందరావు మాట్లాడుతూ భవిష్యత్ లో మరిన్ని పదవులు పొందాలని అకాంక్షించారు.ఈ కార్యక్రమం లో పీఆర్టీయు టిఎస్ జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద్ రావు,ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి,సోషల్ పోరం అధ్యక్షులు త్రిలోచనరెడ్డి, మండల శాఖ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏవిఎన్ రాజు, పొన్నం రమేష్,గాజంగి రాజేశం, దాసరి రామస్వామీ, లక్కడి రాజారెడ్డి,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి, దొంతి సతీష్,బాపు రావు,ఊసకోలా రాము మహేష్, సురేందర్లు పాల్గొన్నారు.

## వేములవాడ సంస్కృతిక కళాశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్



జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి (నవంబర్ 21)

విద్యార్థుల అల్పాహారం పై అగ్రహారం వ్యక్తం చేసిన విప్రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని సాంస్కృతిక పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందర్శించారుఉదయం పిల్లలకు అందించే బ్రేక్‌ఫాస్ట్ కిచిడి నాణ్యతను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిర్వాహకుల పట్ల తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేశారుపిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు విద్యార్థుల ఆహార నాణ్యతపై ఎలాంటి రాజీ లేద విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో నాణ్యత దెబ్బతింటే కఠిన చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు.

## బీజాపూర్ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- తాజ్ డ్రైవ్ ఇన్ సమీపంలోని పెంటయ్య హోటల్ వద్ద రెండు కార్లు ఢీ

జనసముద్రం న్యూస్ నవంబర్ 21:





రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పరిధిలోని కనకమామిడి గేటు వద్ద రోడ్డు ప్రమాదం. రెండు కార్లు ఎదురు ఎదురు వచ్చి ఢీకొనడంతో ఒకరు స్పాట్ లోనే చనిపోయారు. 9 మందికి తీవ్ర గాయాలు. వారిని 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ బీజాపూర్ రహదారిపై నిరంతరం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి ఈ నెలలో బస్సు ప్రమాదం మరువక ముందే నిన్న లారీ ప్రమాదం జరిగింది. ఈరోజు కారు ప్రమాదాలు వాహనదారులు రోడ్డు పనులను వేగవంతం చేయాలన్నారు. ఒకరు చనిపోయారు. ఇద్దరికీ సీరియస్ గా ఉంది. 7 మందికి గాయాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బీసీలను వంచిస్తున్న పాలకులకు బుద్ధి చెబుతాం

- మాటమీద నిలబడాల్సిందే లేకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తాం, రాష్ట్రాన్ని స్తంభింప చేస్తాం.
- బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్

జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 21



ఎన్నికల సమయంలో బీసీల ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ బీసీ జపం చేసి కామారెడ్డిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి బీసీ డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలను ఎట్టి పరిస్థితుల్లో అమలు చేయాల్సిందేనని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు పెంచుతామని ఇచ్చిన మాటను పక్కనపెట్టి నేడు ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని బొంద పెడతామని, రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే బీసీల కు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో కుర్చీ ఖాళీ చేయాలని డిమాండ్ చేశారు. బీసీలను మోసం చేసి ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేసిన సందర్భంలో గత సంవత్సరం ఆగస్టు 25వ తారీకు నుంచి 12 రోజులపాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని కదిలించిన సందర్భంలో మాత్రమే కుల గణన చేపట్టారని అట్టి కుల గణన తప్పులతడకగా చేశారని ప్రత్యేక స్వయంప్రతిపత్తి గల సంస్థతో చేయాల్సిన కుల గణన రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని ప్రణాళిక శాఖ ద్వారా చేయడం, డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని అనేక డిమాండ్లు చేసినప్పటికీ నిర్లక్ష్యం చేసి కులగలన ప్రారంభమైన తర్వాత ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి ఆ కమిషన్ చేత తప్పుడు రాతలు రాయించిన ఘనత ఈ రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ఓటు కేసులలో నిలబడిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగానే ఈ ప్రణాళిక మొత్తం చేసిందని బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి పంతం పడతామని హెచ్చరించారు. ఈ దేశాన్ని వెళ్తున్న బిజెపి ఆనాటికి ఈనాటికి బీసీలపై కక్షపూరిత వైఖరితోనే వ్యవహరిస్తుందని పేరుకు మాత్రమే బీసీ ప్రధానిగా చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ బీసీల విషయంలో కూసమెత్తు పని కూడా చేయలేకపోయినా అసమర్థులని విమర్శించారు. కాంగ్రెస్ బిజెపిలకు నిజంగా బీసీలపై ప్రేమ చిత్తశుద్ధి ఉంటే తప్పకుండా బీసీల రిజర్వేషన్లను పెంచి జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో అవకాశాలు అందించాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో 42% రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో రాష్ట్రాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి సంపత్ ముదిరాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి బుర్ర కుమార్ గౌడ్, బిసి సంఘం నాయకులు పెరుమాండ్ల సదానందం, నాగరాజు, రాజు, మహేందర్, జూపక శివమణి, కందుకూరి భాస్కర్, స్థానిక నాయకులు సొల్లు బాబు, తునికి సమ్మయ్య, నాయి బ్రాహ్మణ సంఘం నడిగొట్టి రమేష్, ముదిరాజు సంఘం నాయకులు ఆళ్ల కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన చిన్నారుల విద్యను బలోపేతానికే ఉద్దీపకం వర్క్ బుక్ : ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.

పినపాక, నవంబర్ 21,
జన సముద్రం న్యూస్.



గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకొని పిల్లలు తెలుగు, ఇంగ్లీషులో రాసే పదాలు తప్పులు లేకుండా పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధిస్తున్నందుకు పిల్లల విద్యాభ్యాసం కాస్త మెరుగుపడిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం పినపాక మండలంలోని రామాంజనేయ పురం, దుగినేపల్లి గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన ఉపాధ్యాయుడి పాత్ర నిర్వహించి పిల్లల చేత బోర్డుపై అక్షరమాల , వారి యొక్క తల్లిదండ్రుల పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించి పిల్లలు అడిగిన ప్రతి పదాలను బోర్డుపై రాయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఎస్ పాఠశాలలో చదివే పిల్లల యొక్క విద్యాభ్యాసం పునాది నుండి పటిష్టంగా ఉండేలా ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని చాలా వరకు పిల్లలు అందులోని పదాలు, కూడికలు, తీసివేతలు ఇతర వస్తువుల యొక్క పేర్లు అర్థం చేసుకొని రాయగలుగుతున్నారని, ముఖ్యంగా చదువులో వెనుక పడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని, కొందరు పిల్లలు ఇంగ్లీషులోని పదాలు అక్కడక్కడ తప్పులు రాస్తున్నారని అందుకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలని, సంబంధిత ఎస్ సి ఆర్ పి ల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నది లేనిది గమనించాలన్నారు. పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించాలని అన్నారు. అలాగే ఉద్దీపకం వర్క్ బుక్స్-2 వర్క్ బుక్ ప్రతి జిపిఎస్ పాఠశాలకు పంపిణీ చేసినందున ఉపాధ్యాయులు తప్పనిసరిగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వారికి బోధించి పిల్లలందరూ చదవడం రాయడం వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఇంగ్లీషు గణితం కు సంబంధించిన ఉద్దీపకం వరకు బుక్స్-2 లోని అంశాలు పిల్లల చేత రాయించాలని అన్నారు. జిపిఎస్ పాఠశాలలో చదివే ప్రతి పిల్లవానికి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు చాలా వరకు అర్థం చేసుకుంటున్నారని, ఉపాధ్యాయులు ఇంకా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉద్దీపకం వర్క్ బుక్ -2 నిర్వహణపై ప్రత్యేక బాధ్యతతో పిల్లలకు తప్పనిసరిగా ప్రతి అంశం తెలిసేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ముత్తయ్య మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ కొనుగోలు కేంద్రం ఇందిరానగర్ లో ప్రారంభం

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రారంభించారు
- రైతులతో సందర్శన ముచ్చట్లు
- ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రైతులు

ఎల్కతుర్తి నవంబర్ 21
(జనసముద్రం)





పత్తి రైతులకు మరింత సౌకర్యం కల్పించేందుకు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఇంద్రానగర్ కాటన్ మిల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఘనంగా ప్రారంభించారు. అనంతరం కేంద్రాన్ని పరిశీలించి అక్కడికి హాజరైన రైతులతో కలెక్టర్ సౌహార్ధంగా ముచ్చటించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పత్తి మీద పెట్టుబడి లాభం వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులు ఎం ఎస్ పి ప్రయోజనాలను తేమ శాతం ప్రామాణికాలు వంటి అంశాలపై రైతులకు వివరించారు రైతులు దూరప్రాంతాలకు పత్తి తరలించాల్సిన అవసరం లేకుండా ఇంద్రానగర్ కాటన్ మిల్లులో ఏర్పాటుచేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని అని సూచించారు. అలాగే రైతులు లాభాల్లో నిలబడేందుకు పత్తి నాణ్యత తేమ నియంత్రణ వంటి అంశాలపై కూడా అధికారులు అవగాహన కల్పించారు. జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా వేగవంతంగా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్నేహ శబరిష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ రెవెన్యూ అధికారులు సీసీఐ అధికారులు స్థానిక వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుకినే సంతాజి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు బాబురావు, బండి సుధాకర్, ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ గొడిశాల యాదగిరి గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బొల్లె పోగు డాక్టర్ రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేష్, కడారి సురేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాకి తో కబురు పెట్టినా సమస్యను పరిష్కారం చేస్తాము అంటున్న మధిర నియోజకవర్గ అధికారులు

జన సముద్రం న్యూస్ ప్రతినిధి//
గద్దల కళ్యాణ్..



నిన్నటి జనసముద్రం న్యూస్ లో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు
ప్రజల సమస్యలలో ఎక్కడా రాజీ పడని ప్రభుత్వ అధికారులు
మధిర మండలం లోని దెందుకూరు గ్రామంలో ఎన్టీ ఆర్ ఆర్ విగ్రహం వద్ద ఏర్పడిన పెద్ద గుంట వలన గ్రామ ప్రజలకు, దెందుకూరు గ్రామం నుండి చిలుకూరు మరియు విజయవాడ వరకూ వెళ్ళే వాహనదారులుకు, ప్రయాణీకులుకు తీవ్ర ప్రభావం చూపిన పెద్దగుంట ను ఈరోజు లిఆర్ & బీ అధికారులులితాత్కాలిక మరమ్మత్తులు చేశారు, తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వత పరిష్కారం కోసం కల్వర్టు నిర్మాణం చేయవలసింది గా అధికారులను ప్రజలు ప్రశ్నించారు,
కాగా ,, గ్రామ పరిపాలన అధికారుల చొరవతో మరియు గ్రామ ప్రజల సహకారం తో సమస్య ను పరిష్కరించిన లిఆర్ & బీ అధికారులకు దెందుకూరు గ్రామ ప్రజలు వాహనదారులు మరియు ఆ రోడ్డు ప్రయాణీకులు అభినందనలు తెలియజేశారు

# పోటీ ప్రపంచంలో ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

- జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కర్ర అశోక్ రెడ్డి

జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్21





కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ గొడిశాల పాఠశాల నందు జరిగిన మూడవ కాంప్లెక్స్ మీటింగ్ కు జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కర్ర అశోక్ రెడ్డి , మండల విద్యాధికారి కట్ట రవీంద్ర చారి హాజరై కాంప్లెక్స్ మీటింగ్ ను వృత్యంతర శిక్షణగా పోటీ ప్రపంచంలో వస్తున్నటువంటి మార్పులకు అనుగుణంగా బోధన నైపుణ్యాలను పెంపొందించుకొని వాటిని తరగతి గదిలో విద్యార్థులకు బోధించి విద్యార్థుల సర్వతోముక అభివృద్ధికి కృషి చేయాలని కర్ర అశోక్ రెడ్డి పేర్కొన్నారు . కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎల్ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన దీనికి మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# హుజురాబాద్ బీసీ జేఏసీ శాశ్వత కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్21

హుజురాబాద్ లో శుక్రవారం రోజు తాళ్లపల్లి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ సమావేశం నిర్వహించి బీసీ జేఏసీ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక జరిగింది.
గౌరవ అధ్యక్షులు గా చందుపట్ల జనార్ధన్,ఆలేటి రవీందర్,బండారి సదానందం.. అధ్యక్షులు గా సంధ్యల వెంకన్న,ఉపాధ్యక్షులు ఓడ్నాల ప్రభాకర్ ,చల్లూరి రఘు చారి, నడిగొట్టి రమేష్ ,రావుల రాజేష్,ప్రధాన కార్యదర్శి చిలకమారి శ్రీనివాస్,ఉప్పు శ్రీనివాస్ పటేల్,సహాయ కార్యదర్శి ఇప్ప కాయల సాగర్,ఇప్పలపల్లి చంద్రశేఖర్ ,గోస్కుల మధుకర్,కూరపాటి రామచంద్రం,మాము నూరి ప్రవీణ్,
కొలిపాక క్రాంతి కుమార్,కోశాధికారి ఆకుల సదానందం,లీగల్ అడ్వైజర్ యతిపతి అరుణ్ కుమార్ ,కామణి సమ్మయ్య న్యాయవాదులు.ప్రచార కార్యదర్శి భారత రజనీకాంత్,గర్రవేణి శ్రీకాంత్,
గౌరవ సలహాదారులు గా
వడ్లూరు విజయకుమార్ ,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, కొలిపాక శంకర్, కాజీపేట శ్రీనివాస్, ఎర్ర బొజ్జ నారాయణ,మమ్మద్ కాలిద్ హుస్సేన్,కార్యవర్గ సభ్యులు ఎనగందుల వెంకన్న ,చీకట్ల సమ్మయ్య, దొంత హరికిషన్,మామిడి ప్రభాకర్,
మహిళా కార్యదర్శి గోస్కుల నాగమణి,తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# యూనిటీ ఫార్మసీ కళాశాలలో ఘనంగా జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.21)
జనసముద్రం న్యూస్






భువనగిరి పట్టణ పరిధి రాయగిరిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో 64వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ మూడో వారంలో ఇండియన్ ఫార్మసిటికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో దేశమంతట జాతీయ ఫార్మసీ ఉత్సవాలను ఒక కొత్త థీమ్ తో జరుపుకుంటారని, ఈ సంవత్సరం ఫార్మసిస్ట్స్ ఎస్ అడ్వకేట్స్ ఆఫ్ వాక్సినషన్స్ అనే థీమ్ తో దేశమంతట జరుపుకుంటున్నారని,ఆరోగ్యమైన జాతి నిర్మాణంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమని,ప్రతి ఫార్మసిస్టు నిబద్దతతో కూడిన సేవ అందించాలని మాట్లాడినారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ ఉత్సవాలలో కళాశాలల డైరెక్టర్ శ్రీ గోవర్ధన్ రెడ్డి,పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత,కళాశాల ఏవో శ్రీమతి సునీత,కళాశాల ఉపాధ్యాయ బృందం ఎండి ఇస్మాయిల్,రాజీవ్,ప్రియాంక, నాగరాజు,అనిత,శ్రీలత,మహేష్, అహ్మద్, బాలరాజు, పారిజాత, అమూల్య, శ్వేత,మోహిని, మౌనిక,ఉమా, రవీందర్,కృష్ణ, మల్లేష్, మరియు

# ఆటో ప్రయాణికుల భద్రత కోసం అభయ యాప్

మహబూబాబాద్ జిల్లా. ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 21






మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆధ్వర్యంలో ఆటో ప్రయాణికుల భద్రతను బలపరిచే కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 1281 ఆటో వాహనాలకు "మై టాక్సీ సేఫ్ " అనే అభయ యాప్‌కు సంబంధించిన క్యూ ఆర్ కోడ్ అమర్చడం పూర్తయింది.అలాగే ఆటో నడిపే వ్యక్తులను ఒక సంస్థతో అనుసంధానం చేసి, ప్రతి సంవత్సరం 350 రూపాయల ప్రీమియంతో ప్రమాదంలో మరణానికి ఒక లక్ష రూపాయల భీమా అందే విధంగా ఏర్పాటు చేశారు. ఈ భీమా పత్రాలు డ్రైవర్లకు అందజేశారు. ప్రయాణికులకు తక్షణ భద్రతా సమాచారం ఆటోలో అసురక్షిత పరిస్థితి ఎదురైనప్పుడు, ప్రయాణికులు ఆటోపై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే-డ్రైవర్ ఫోటో,వ్యక్తిగత వివరాలు,వాహన సమాచారముతక్షణమే మొబైల్‌లో కనిపిస్తాయి.ఫోన్ నంబర్‌ని యాప్‌లో నమోదు చేసి "ప్రదేశాన్ని తెలుసుకోండి" అనే ఎంపికను ఎంచుకుంటే,అత్యవసర కాల్,అత్యవసర ఫిర్యాదుఅనే రెండు ఎంపికలు కనిపిస్తాయి.లైవ్ స్థానం కమాండ్ కేంద్రానికిప్రయాణికుడు అత్యవసర కాల్ లేదా ఫిర్యాదు పంపిన వెంటనే, వారి లైవ్ స్థానం కమాండ్ కేంద్రానికి చేరుతుంది. ఆటోలో ఎక్కిన క్షణం నుండి దిగే వరకు కమాండ్ కేంద్రం ద్వారా గమనిక కొనసాగుతుంది. సమీపంలోని పోలీసు సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు తీసుకుంటారు.అభయ యాప్ ముఖ్య ప్రయోజనాల్నుమహిళా ప్రయాణికులు ఆటో ఎక్కే ముందు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి డైరెక్టర్ వివరాలు చూసుకోవచ్చు,ప్రయాణ సమయంలో ఏదైనా వస్తువులు మరిచిపోయినా, యాప్ ద్వారా ఆటోను గుర్తించి తిరిగి పొందవచ్చు,ఆ ఆటో డ్రైవర్ గతంలో ఏదైనా నేరంలో పాలుపంచుకున్నట్లైతే, స్కాన్ చేసిన వెంటనే "ఈ ఆటో సురక్షితం కాదు" అనే ఎరుపు సూచన కనిపిస్తుంది,అసభ్య ప్రవర్తన, ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి నడపడం, ఢీకొట్టి పారిపోవడం వంటి ఘటనలను కూడా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు,ప్రయాణం పూర్తయ్యాక డ్రైవర్‌కు రేటింగ్ ఇవ్వడానికి కూడా అవకాశం ఉంది.పోలీసులు ఆటో నడిపే వ్యక్తులు నియమాలు పాటిస్తూ, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకుండా బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, పట్టణ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, బయ్యారం సీఐ రవి కుమార్,, డోర్నకల్ సీఐ చంద్రమౌళి,ట్రాఫిక్ ఎస్.ఐ అరుణ్ కుమార్,ట్రాఫిక్ సిబ్బంది, అభయ యాప్ రూపకర్త అభిచరన్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# కల్వల మోడల్ స్కూల్ హాస్టల్ లో నెలకొన్న సమస్యలు పరిష్కారించాలి

- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ కు వినతిపత్రం అందజేత

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 21



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని కల్వల మోడల్ స్కూల్ హాస్టల్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులు గత రెండు రోజుల నుండి ధర్నాలు చేస్తున్న కనీసం అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు.. విద్యార్థులకు కనీసం నాణ్యమైన భోజనం పెట్టకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు రోజువారిగా గురవుతున్నారని వాపోయారు.. కల్వల మోడల్ స్కూల్ హాస్టల్ సమస్యల పైన విద్యార్థులు వార్డెన్లకు వివరిస్తూ ఉన్న వారు పట్టించుకోవడంలేదని వివరించారు తక్షణమే కల్వల మోడల్ స్కూల్ హాస్టల్ లో నెలకొన్న సమస్యల పైన జిల్లా కలెక్టర్ స్పందించి బాధ్యులైన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించిన ఎస్ ఓ మరియు వర్కర్ల పైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ సింహాద్రి ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భాషిపాక పవన్ పట్టణ నాయకులు తాజ్ నవీన్ జస్వంత్ సన్నీ తదితరులు పాల్గొన్నారు

# చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మెరిసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు.

పినపాక, నవంబర్ 21, జన సముద్రం న్యూస్.

**-విద్యార్థులను అభినందించిన ఎంఈఓ నాగయ్య.**




పినపాక మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జనవిజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడుళ్ల బయ్యారం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం దక్కించుకున్నారు.మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి పలువురు విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో జడ్పీహెచ్ఎస్ ఏడుళ్ల బయ్యారం నుంచి ఇంగ్లీష్ మీడియంలో రియాజ్, దిలీప్ కుమార్, పల్లవి అలాగే తెలుగు మీడియంలో శృతి, శ్రావణి, ఆయేశా ప్రభావవంతమైన ప్రతిభతో ముందంజలో నిలిచి అందరినీ ఆకట్టుకున్నారు.విజేతలకు ఎంఈఓ నాగయ్య, పినపాక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. రమణ చేతుల మీదుగా ప్రథమ బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి చెకుముకి టాలెంట్ టెస్టులు విద్యార్థుల మేధోశక్తి అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తేవడంలో కీలక పాత్ర పోషిస్తున్న జనవిజ్ఞాన వేదిక తెలంగాణ నిర్వాహకులకు ఆమె అభినందనలు తెలిపారు.విజయం సాధించిన విద్యార్థులపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గర్వం వ్యక్తం చేస్తూ వారి భవిష్యత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బి. రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అడవుల్లో నేరాల అరికట్టేందుకు డాగ్ స్క్వాడ్,

జనశముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 21:




అడవుల్లో నేరాలు అరికట్టేందుకు మంచిర్యాల రేంజ్ పరిధిలో డాగ్ స్క్వాడ్ విభాగం ప్రారంభించామని ఫారెస్ట్ డివిజనల్ అధికారి కె సర్వేశ్వర్ పేర్కొన్నారు. జైపూర్ మండలం కుందారం సెక్షన్ లోని కిష్టాపూర్,వేలాల గ్రామాలలో శుక్రవారం డాగ్ స్క్వాడ్ బృందం అడవులతో పాటు వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్డిఓ సర్వేశ్వర్ మాట్లాడుతూ ప్రకృతి వరంగా ప్రసాదించిన చెట్లను నరికడం, వన్యప్రాణులను వేటాడడం, ముఖ్యంగా పర్యావరణానికి చేటు కలిగించే విధంగా వ్యవహరించే సంఘ విద్రోహ చర్యలను అణిచివేయడానికి శాఖ పరంగా కఠిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. చెట్లు నరికినా,వన్య ప్రాణుల కోసం విద్యు త్ తీగలు వేసినా ,ఉచ్చులు అమర్చిన వన్యప్రాణుల మాంసాన్ని విక్రయించినా, లేదా మాంసాన్ని కొనుగోలు చేసినా వేట జాలిగాల సహాయంతో నేరస్తులను గుర్తిస్తామన్నారు. పట్టుబడిన నేరస్తులపై అటవీ చట్టం 1967, వన్యప్రాణుల సంరక్షణ చట్టం 1972 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు రామకృష్ణ సర్కార్, కే సతీష్, భగవంతరావు,బుజీబుద్దిన్, బీటు అధికారులు శ్రీధర్ ,అజిత్ లు పాల్గొన్నారు.

# కే ఎస్ జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం....

జన సముద్రం న్యూస్ ప్రతినిధి//గద్దల కళ్యాణ్..







మధిర పట్టణంలోని కోన సత్యనారాయణ గుప్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వితంతువులకు, అభాగ్యులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయం సమీపంలోని సాయిరాం సైకిల్ ఏజెన్సీస్ వద్ద మధిర పట్టణ కాంగ్రెస్ నాయకులు మిరియాల వెంకటరమణ గుప్త, సిద్ధాంతి శ్రీకాంత్, మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు మరి కొంతమంది సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోన సత్యనారాయణ గుప్తా ఫౌండేషన్ అధ్యక్షులు కోన నరసింహారావు మాట్లాడుతూ...... ఫౌండేషన్ నెలకొల్పిన అప్పటినుండి వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ అనాధలకు, వితంతువులకు, అభాగ్యులకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రానున్న కాలంలో ఇదేవిధంగా మరెన్నో కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాగం ప్రసాద్, గోపికృష్ణ సెల్ పాయింట్ అధినేత గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ / షాదీ ముబారక్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి

జనసముద్రం న్యూస్ నవంబర్ 21





చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య" షాబాద్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో షాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన Rs.33,03,828/- (రూపాయలు ముప్పైమూడులక్షల మూడువేల ఎనిమిదివందలఇరవైఎనిమి ది) విలువ గల 33 కళ్యాణ లక్ష్మీ / షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం షాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన Rs.4,63,000/- (రూపాయలు నాలుగులక్షల అరవైమూడువేలు) విలువ గల 11 చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ (సి ఎమ్ ఆర్ ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి విద్యార్ధిని విద్యార్దులు కృషి చెయ్యాలి!

**హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు. దైద వెంకన్న......**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 21

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం మా ఇంటికి వచ్చిన దైద విజయ్ కి 6 రకాల మొక్కలు ఇచ్చిన పర్యావరణ జాతీయ అవార్డు గ్రహీత. దైద హర్షిత్. హర్షిత. హర్షిక.

**ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ........**



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి విద్యార్ధిని విద్యార్దులు మీ కోసం. రాబోయే భావితరాల కోసం మీ భాద్యతగా తప్పని సరిగా ప్రతి రోజు ఒక మొక్కను నాటి దత్తత తీసుకొని అది వృక్షం అయ్యేంతవరకు సంరక్షించాలని అన్నారు.అదే విధంగా ప్లాస్టిక్ వాడకం పైన విద్యార్దులు పెద్ద ఎత్తున ఉద్యమం చేసినట్లు అయితే భూగర్భ జలాలు అడుగంటి పోకుండా రక్షించుకున్నవల్లము అవుతామని అన్నారు.రాబోయే రోజుల్లో వాటర్ దొరికే పరిస్టిని ఆలోచించితేనే ఎంతో భంకరంగా ఉందని తెలిపారు.ఈ ఇప్పటికైన కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ వాడకం పైన శ్రద్ధ తీసుకొని ప్లాస్టిక్ వాడకన్ని పూర్తి స్థాయిలో నిషేధించాలని కోరారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

శనివారం ,నవంబర్, 22.2025

# అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు అందిస్తాం

**జనసముద్రం న్యూస్, (నవంబర్ 21)**
**రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి**



ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చందుర్తి మండలాల్లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి శ్రీకారం హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు
చందుర్తి మండల కేంద్రంతోపాటు మల్యాల గ్రామంలో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

# చలికాలంలో కురిసే పొగమంచు తో వాహనదారులు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయండి : ఎస్ఐ సమందర్ వలి



వెల్దుర్తి ఎస్ ఐ షేక్ సమందర్ వలి

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 21**

ప్రస్తుతం చలికాలం ప్రభావం వల్ల తెల్లవారుజామున మంచు కురుస్తున్న నేపథ్యంలో పొగమంచు కమ్ముకొనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తద్వారా రోడ్లపై ప్రమాదాలు కూడా ఎక్కువగా జరగవచ్చు. కావున వాహనదారులు తమ వాహనాలను నడిపేటప్పుడు వేగాన్ని నియంత్రించి డ్రైవింగ్ చేయటం ఉత్తమమైన మార్గం. అలాగే డ్రైవింగ్ సమయంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ , కార్లు నడిపేవారు సీటు బెల్టు ఖచ్చితంగా ఉపయోగించాలని పల్నాడు జిల్లా వెల్దుర్తి ఎస్ ఐ షేక్ సమందర్ వలి తెలియజేశారు. దట్టమైన పొగమంచు వల్ల రహదార్లు స్పష్టం గా కన్పించవు. అందువల్ల వాహనాల మధ్య 50 అడుగుల దూరం పాటిస్తూ గమ్యాన్ని చేరుకోవాలే గానీ, అనవసర ఓవర్ టేక్ లు చేయకూడదు అని సమందర్ వలి సూచించారు. వాహనదారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తే ప్రమాదాలను పూర్తిగా తగ్గించ వచ్చునని ఆయన అన్నారు. చలికాలంలో రోడ్డు భద్రత పట్ల ప్రతి వాహనదారుడు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్సై షేక్ సమందర్ వలి స్పష్టం చేశారు .

# యువ నాయకులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రాజా రత్నం





**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 21:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుమారులు, యువ నాయకులు జూలకంటి నాగార్జున రెడ్డి, సాయి వివేకానందరెడ్డి ల పుట్టినరోజు సందర్భంగా మాచర్ల పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు చల్లా రాజా రత్నం తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా రాజా రత్నం మాట్లాడుతూ యువ నాయకులు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.

# ఒంటిమిట్ట సిఐ నరసింహారాజును ఘనంగా సత్కరించినటిడిపినాయకులు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,నవంబర్21:**

ఒంటిమిట్ట సీ ఐ నరసింహ రాజు ను శుక్రవారం ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు సిఐ ని కలిసిన వారిలో ఒంటిమిట్ట మండలం ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య మాజీ వైస్ ఎంపీపీ నామాల వెంకటయ్య టిడిపి సీనియర్ నాయకులు గోసంగి ఐవారయ్య ఒంటిమిట్ట మండలం క్లస్టర్ అధ్యక్షులు తుమ్మలగుంట ఈశ్వరయ్య తదితరులు ఉన్నారు

# శీర్షిక: అనారోగ్యంతో ఉన్న దొండపాటి రామారావుకు మాజీ ఎమ్మెల్యే వంశీ పరామర్శ - కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

**బాపులపాడు, నవంబర్ 21: జనసముద్రం ప్రతినిధి సురేష్**



బాపులపాడు మండలంలోని బాపులపాడు గ్రామానికి చెందిన దొండపాటి రామారావు గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు.
ఈవిషయంతెలుసుకున్న గన్నవరం మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీ, శుక్రవారం నాడు నేరుగా రామారావు నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.
?ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని, తీసుకుంటున్న వైద్య చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యం పట్ల ఆందోళన చెందవద్దని, మనోధైర్యంతో ఉండాలని రామారావుకు సూచించారు. కష్టకాలంలో కుటుంబానికి తాము అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు వంశీ భరోసా కల్పించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జూలకంటి యంగ్ టైగర్స్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు : వేముల మంగమ్మ

**జనసముద్రంన్యూస్, మాచర్ల , నవంబర్ 21:**

మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుమారులు సాయి వివేకానందరెడ్డి, నాగార్జునరెడ్డి ల జన్మదినం సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 10వ వార్డు టీడీపీ మహిళా నాయకురాలు వేముల మంగమ్మ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగమ్మ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీ పై ఉండాలని అన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర ఆదర్శ గ్రామపంచాయతీగాఒంటిమిట్ట

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 21:**

స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర ఆదర్శ గ్రామ పంచాయతీగా ఒంటిమిట్ట గ్రామపంచాయతీ నీ ప్రభుత్వం ప్రకటించిందని ఒంటిమిట్టఎంపీడీవో సుజాతమ్మ తెలిపారు ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఒంటిమిట్ట పురవీధుల్లో ప్రజలకు తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించారు. ఎంపీడీవో మాట్లాడుతూ పొడి చెత్తను అందిస్తే ప్రజలకు సంపదను అందిస్తామన్నారు పొడి చెత్తయిన ప్లాస్టిక్ ,ఇనుము, బాటిల్స్, సిల్వర్, రాగి, ఇత్తడి, అట్టలు, సీసాలు, పాత టైర్లు, స్టీలు తదితర పొడి చెత్తను పంచాయతీ వారికి అప్పగిస్తే ఉచితంగా నిత్యవసర సరుకులు ప్రజలకు అందిస్తామన్నారు. ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర



లో భాగంగా ఒంటిమిట్ట పంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగాప్రకటించడంహర్షణీయమన్నారు . మండలంలోని అన్ని పంచాయతీలు ఒంటిమిట్ట పంచాయతీని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు
ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట డిప్యూటీ ఎంపీడీవో




శ్రీలత ఒంటిమిట్ట సర్పంచ్ సుజాత ఒంటిమిట్ట మండల బిజెపి అధ్యక్షులు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య 13 గ్రామ పంచాయతీల కార్యదర్శులుగ్రీన్అంబాసిడర్లుతదితరులుపాల్గొన్నారు

# గన్నవరం నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాల్సిందే : యార్లగడ్డ

**గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరంనియోజకవర్గంలోని మూడు మండలాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాల్సిందేనని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాల పునర్విభజనపై కసరత్తు చేస్తున్న మంత్రుల కమిటీ శుక్రవారం ఎమ్మెల్యే వెంకట్రావును తుది నిర్ణయం చెప్పాలని కోరారు. గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం ఎన్టీఆర్ జిల్లాలోనే ఉందని మిగిలిన మూడు మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని తాను ఇప్పటికే ప్రతిపాదనలు పంపించినట్లు కమిటీకి తెలిపారు. గన్నవరం నియోజకవర్గం రెండు జిల్లాల పరిధిలో ఉండటంతో పాలనాపరమైన సమస్యలు వస్తున్నాయని, అదేవిధంగా భౌగోళికంగా చూస్తే గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు ఈ మూడు మండలాలు జిల్లా కేంద్రమైన మచిలీపట్నం కు దూరంగా ఉండటంతో పాటు విజయవాడకు దగ్గరగా ఉన్నాయని, రాకపోకలకు సాగించేందుకు ఈ మూడు మండలాల ప్రజలకు విజయవాడ అనుకూలంగా ఉంటుందని తెలిపారు.
అంతేకాకుండా విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం గన్నవరంలో ఉండటంతో గన్నవరం మండలాన్ని తప్పనిసరిగా ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాల్సి ఉంటుందని, మిగిలిన రెండు మండలాలను కూడా ఎన్టీఆర్ జిల్లాలో కలిపితే అన్ని రకాలుగాప్రజలకు, అధికారులకు ప్రయోజనకరంగా ఉంటుందని వివరించారు. ఇదే అంశంపై తాను గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లో ప్రత్యేక బృందంతో సర్వే చేయించి ప్రజల అభిప్రాయాలను సేకరించగా మెజార్టీ ప్రజలు ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని కోరడంతో ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా తాను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు యార్లగడ్డ కమిటీకి స్పష్టం చేసారు. ఈ అంశంపై పునరాలోచనకు తావు లేదని నియోజకవర్గాన్ని



ఎన్టీఆర్ జిల్లాలో కలపాల్సిందేనని మంత్రుల కమిటీ ని యార్లగడ్డ డిమాండ్ చేసారు. ఇది ఇలా ఉండగా ఎన్టీఆర్ పుట్టిన నిమ్మకూరు కృష్ణా జిల్లాలో ఉన్నందున కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరును, ప్రకాశం బ్యారేజీ( కృష్ణా బ్యారేజి ) ఉన్నందున ఎన్టీఆర్ జిల్లాను కృష్ణా జిల్లాగా పేర్లను మార్పు చేయాలని ఎమ్మెల్యేయార్లగడ్డ శాసనసభ కమిటీకి సూచించారు.

# పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి: గరికిపాటి శివశంకర్. కానుమోలులో ఘనంగా ఏపీ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ జన్మదిన వేడుకలు





**బాపులపాడు: నవంబర్ 21 జనసముద్రం ప్రతినిధి సురేష్**
**కానుమోలు (బాపులపాడు మండలం):**

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, మొక్కలు నాటాలని ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ పిలుపునిచ్చారు. బాపులపాడు మండలం కానుమోలు గ్రామంలోని మోడల్ స్కూల్ ఆవరణలో రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ ఆధ్వర్యంలో గరికిపాటి శివశంకర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గరికిపాటి శివశంకర్, తన పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు,నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు, స్థానికులకు మొక్కలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
పచ్చదనం పెంచడం ద్వారానే రాబోయే తరాలకు మంచి ఆరోగ్యాన్ని అందించగలమని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో రాణా వెల్ఫేర్ సొసైటీ చొరవను ఆయన అభినందించారు.
ఈ కార్యక్రమంలో కానుమోలు గ్రామ సర్పంచ్ ఎనికేపల్లి సీతమ్మ, గన్నవరం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నం శ్రీదేవి, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు (హెచ్ఎం) రత్నకుమారి, బాపులపాడు మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కటారి వెంకటకృష్ణ పాల్గొన్నారు. ఇంకా జనసేన పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొని శివశంకర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 36వరోజు అన్నదాన కార్యక్రమంలో భాగంగా నల్లమిల్లి కృష్ణారెడ్డి శ్రీమతి సుబ్బలక్ష్మి దంపతులు చేతులు మీదగా స్వాములుకి అన్నదానం

**జనసముద్రంన్యూస్:నవంబర్:21**
**బిక్కవోలు,కర్రి దుర్గారెడ్డి,**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.36వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా నల్లమిల్లి కృష్ణారెడ్డి శ్రీమతి సుబ్బలక్ష్మి దంపతులు వారి కుమారుడు



వెంకటరెడ్డి శ్రీమతి విజయలక్ష్మి దంపతులు మరియు వారి కుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.
ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు.
అలాగేఆలయంపునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు.

# బిక్కవోలు మండలంలో 'క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్' లక్ష్యంతో క్లాప్ & షెడ్ మిత్రలకు ప్రత్యేక శిక్షణ

**జనసముద్రంన్యూస్:బిక్కవోలుకర్రిదుర్గారెడ్డి, నవంబర్:21**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎస్ డి జి ఎస్)లో భాగంగా థీమ్-5 "క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్" పై ఒక రోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది.
మండలంలోని 13 గ్రామపంచాయతీలకు చెందిన క్లాప్ మిత్రలు, షెడ్ మిత్రలు ఈ శిక్షణలో పాల్గొన్నారు.క్లాప్ మిత్ర, షెడ్ మిత్రలు రోజువారీ చెత్త సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తడి చెత్త-పొడి చెత్తను వేరుచేసి ఎస్ డబ్ల్యు పి సి షెడ్కు సక్రమంగా తరలించే విధానం గురించి ఈ కార్యక్రమంలో విశదంగా అవగాహన కల్పించారు.
అదేవిధంగావారి ఆరోగ్య పరిరక్షణ కోసం అనుసరించవలసిన జాగ్రత్తలపై కూడా శిక్షణ అందించారు.



ఈ శిక్షణను శ్రీ ఎస్. సురేష్, గ్రేడ్-వి కార్యదర్శి (పందలపాక) నిర్వహించారు.
కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గౌ. శ్రీమతి తేతలి సుమ హాజరై క్లాప్ మిత్రల సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలోఎంపీడీఓ,ఎంపీపీ,డిప్యూటీ ఎంపీడీఓ, పరిపాలనాధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## మాజీ కేంద్రమంత్రి కావూరితో విప్ యార్లగడ్డ భేటీ





**గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్**

మాజీ కేంద్రమంత్రి కావూరి సాంబశివరావును ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం సాయంత్రం పోరంకిలోని కావూరి నివాసానికి వెళ్లిన యార్లగడ్డ ఆయనతో భేటీ అయ్యారు.

కుశల ప్రశ్నల అనంతరంకావూరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా వర్తమాన రాజకీయ అంశాలపై ఇరువురు నాయకులు కొద్దిసేపు చర్చించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి తాను చేస్తున్న కృషిని యార్లగడ్డ వివరించారు.

తన శ్రేయోభిలాషి, మార్గదర్శకులు అయిన కావూరి సాంబశివరావుని కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్న ఎమ్మెల్యే వెంకట్రావ్ తన ఆత్మీయులైన కావూరి నిండునూరేళ్లుఆరోగ్యాలతోజీవించాలని ఆకాంక్షించారు.

## గన్నవరం నియోజకవర్గంలో పిఆర్ కె ఫౌండేషన్ మరో ముందడుగు

## పేదలకు ఆర్థిక సహాయంలో దూసుకుపోతున్న ఫౌండేషన్

**గన్నవరం, నవంబర్ 21 (జనసముద్రం ప్రతినిధి సురేష్ )**

కృష్ణాజిల్లా గన్నవరం మండలం, ఆర్థికంగా వెనుకబడిన వారికి అండగా నిలుస్తూ, గన్నవరం నియోజకవర్గంలో పిఆర్ కె ఫౌండేషన్ తన సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తోంది. బాపులపాడు మండలం, దంటగుంట్ల గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక నిరుపేద కుటుంబానికి టిఫిన్ బండిని పంపిణీ చేశారు.

పి ఆర్ కే ఫౌండేషన్ చైర్మన్ పారా రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యజ్జవరపు శ్రీనివాసరావు, చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఈ టిఫిన్ బండిని ప్రారంభించారు.









తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్త రెడ్డి క్రాంతి కుమారి ఆర్థిక ఇబ్బందుల కారణంగా జీవనోపాధి కల్పించాలని పిఆర్ కె ఫౌండేషన్ దృష్టికి వెళ్ళింది. దీనిపై వెంటనే స్పందించిన చైర్మన్ పారా రామకృష్ణ, ఆమె వ్యాపారం చేసుకునేందుకు వీలుగా ఈ టిఫిన్ బండిని ఉచితంగా అందజేశారు. క్రాంతి కుమారికి ఈ ఆర్థిక సహాయం ఒక భరోసాగా నిలిచింది.

ఈ కార్యక్రమానికి దంటగుంట్ల గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్యంగా, మామిడి చలపతిరావు, వైస్ సర్పంచ్ పల్లి రవిబాబు, చలమల ఫణీంద్ర కుమార్, పి రాంబాబు, శివ శంకర్, యలమంచిలి శ్రీరామ్ మూర్తి, తుమ్మల ఉదయ్, నాగళ్ళ సతీష్, వీరమాచినేని హరికృష్ణ, విష్ణు మోహన్, కొల్లి చంద్రశేఖర్ (బుజ్జి), పిన్నమనేని రమేష్, మరియు గంట మురళి తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఫౌండేషన్ చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాలను స్థానిక నాయకులు, ప్రజలు అభినందించారు.

## చింతలపూడి నియోజకవర్గంలో రోడ్ల పనులు పూర్తి చేస్తాం ఎమ్మెల్యే

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్ 21**



చింతలపూడి నియోజకవర్గంలోని రోడ్లు మొత్తం పూర్తిస్థాయిలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే రోషన్ కుమార్ తెలిపారు శుక్రవారం చింతలపూడి నుండి టీ నర్సాపురం రోడ్డు పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు నాలుగు కిలోమీటర్లు రోడ్డు పనులకు రూ. 1.50 కోట్లు మజూరైనట్లు తెలిపారు పూర్తిస్థాయిలో నియోజకవర్గంలో అన్ని రోడ్లు పూర్తిచేసి ప్రయాణికులకు మెరుగైన రవాణా శాఖ సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో జగవరపు ముత్తారెడ్డి చీదరాల దుర్గ పార్వతి మధుబాబు టౌన్ అధ్యక్షులు తాట అప్పారావు గాంధీ నగర పంచాయతీ కమిషనర్ తో పాటు కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొన్నారు..

## బిక్కవోలులో జాబ్ కార్డు పరిశీలన, పంపిణీకి సిద్ధం 22న అన్ని గ్రామాల్లో గ్రామ సభలు



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,**
**కర్రి దుర్గారెడ్డి, నవంబర్:21**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలో వందరోజుల ఉపాధి హామీ పథకానికి సంబంధించి కొత్త జాబ్ కార్డుల జారీ ప్రక్రియ బిక్కవోలు మండలంలో వేగంగా కొనసాగుతోంది. అక్టోబర్ 4 నుండిప్రారంభించినకేవైసీ నమోదు పూర్తికాకపోయిన వారు, పనిలోకి రాని వారి జాబ్ కార్డులు తొలగించి, సంబంధిత జాబితాలను గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులపై ప్రదర్శించారు.ఈ జాబితాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, 22వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు జరిగే గ్రామ సభల్లో తెలియజేయాలని అధికారులు సూచించారు. అభ్యంతరాల పరిష్కారం అనంతరం తిరిగి కార్డుల చేర్పు, పంపిణీ చర్యలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయడానికై అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసింది.మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం 10 గంటలకు నిర్వహించే గ్రామ సభల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో జాబ్ కార్డుల పంపిణీ జరగనుంది. ఇప్పటికే జాబ్ కార్డులు కలిగిన లబ్ధిదారులు తమ వివరాల సవరణ, కేవైసీ తదితర పనుల కోసం హాజరుకావాలని అధికారులు సూచించారు.

కొత్తగా జాబ్ కార్డు పొందదలచిన వారు కూడా గ్రామసభలలోనే నమోదు చేసుకోవచ్చు.ప్రజలందరూ తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరు కావాలని ఎంపీడీఓ వి శ్రీనివాస్విజ్ఞప్తి చేశారు.

## 3వ రోజు ఘనంగా జరిగిన కారంపూడి వీరుల తిరునాళ్ళ మహోత్సవం





**జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 21**

కారంపూడి వీరుల మహోత్సవాలను పురస్కరించుకొని మూడవ రోజు ఉత్సవాల్లో భాగంగా శ్రీ వీర్ల అంకమ్మ తల్లి, శ్రీ చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, పలనాటి బ్రహ్మనాయుడు, కన్నమదాసుల విగ్రహాలకు పూలమాలలు వేసి, అంజలి ఘటించారు. వారిలో మాచర్ల గౌరవ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, టిడిపి యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర బీసీ సంఘ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, జిల్లా ఎస్పీ, డిఎస్పీ, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## రంగాపురంలో కుడుముల చెరువు అభివృద్ధికి నాంది – అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి చేతుల మీదుగా పనుల ప్రారంభం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,**
**కర్రిదుర్గారెడ్డి, నవంబర్:21**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం రంగాపురం గ్రామంలో కుడుముల చెరువు అభివృద్ధి పనులను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ,గ్రామాల అభివృద్ధికి చెరువులే ప్రాణహితమని, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా చెరువులను పునరుద్ధరించడం కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మైనర్ ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో కుడుముల చెరువు అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా ఆయకట్టు పెరిగి గ్రామపంచాయతీ ఆదాయంకూడాగణనీయంగాపెరుగుతుందన్నారు.





చెరువులను కాపాడితేనే పర్యావరణం నిలుస్తుంది నీటి గుంటలు నిలిస్తేనే భవిష్యత్ తరాలకు నిరంతర నీటి సాధన లభిస్తుంది,అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా చెరువుల పునరుద్ధరణకు కేంద్రం కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించనున్నదని, త్వరలోనే కేంద్ర మంత్రివర్యుల సందర్శన కూడా ఉండబోతుందని తెలిపారు.

2014–2019 మధ్యకాలంలో వెంకట్రాజు చెరువు అభివృద్ధి ఎలా గ్రామానికి ఆదాయం తెచ్చిందో ఉదాహరణగా గుర్తుచేసిన ఎమ్మెల్యే.అప్పుడు వేలల్లో ఉన్న ఆదాయం ఇవాళ పంచాయతీకి 23 లక్షల రూపాయలుగా పెరిగింది. ఇదే అభివృద్ధి నమూనా ఇప్పుడు కుడుముల చెరువులోను అమలు కానుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న అడప అంజిబాబును పరామర్శించిన వల్లభనేని వంశీ -కుటుంబానికి అండగా ఉంటానని భరోసా

**బాపులపాడు, నవంబర్ 21: జనసముద్రం ప్రతినిధి సురేష్**





బాపులపాడు మండలం శేరి నరసనపాలెం గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకులు అడప అంజిబాబు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గన్నవరం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి వల్లభనేని వంశీ మోహన్ గురువారం సాయంత్రం అంజిబాబు నివాసానికి వెళ్లి పరామర్శించారు.

ఈ సందర్భంగా అంజిబాబు యోగక్షేమాలను, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వంశీ అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యం పొందాలని ఆకాంక్షించారు. అనంతరం అంజిబాబు కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఎలాంటి కష్టమొచ్చినా అంజిబాబు కుటుంబానికి తాను, పార్టీ ఎప్పుడూ అండగా ఉంటామని వంశీ భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ధీరుల పౌరుషాలతో నిండిన పుడమి పల్నాడు ప్రాంతం..!

- నవ్య సమాజ స్థాపనే చాపకూడు సిద్ధాంతం..!
- విద్యార్థుల పాఠ్యాంశాల్లో పల్నాడు చరిత్ర పుటలు ప్రస్ఫుటించాలి..!
- సాంప్రదాయంగా సమానత్వం చాటేలా చాపకూడా ఘట్టం..!
- హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్, జీవీ, ఎమ్మెల్యేలు చదలవాడ, జూలకంటి

**జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 21**

ధీరుల పౌరుషాలతో నిండిన పుడమి పల్నాడు ప్రాంతం అని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసన సభ్యులు జీవి ఆంజనేయులు ఉద్ఘాటించారు. శుక్రవారం కారంపూడి లో జరిగే పల్నాటి వీరుల మహోత్సవాలను పురస్కరించుకొని మూడవరోజు వీరుల దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన చాపకూడు కార్యక్రమానికి వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజినేయులు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరిని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. వీరుల ఆలయంలో ఆనాడు పల్నాటి యుద్ధం వైభవాన్ని ప్రతిబింబించే ఆయుధ సంపదను చూపించి, దగ్గరుండి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కులమతాలకు, వర్గ వైష్యమ్యాలకు అతీతంగా పల్నాటి బ్రహ్మనాయుడు ప్రవ్తేశపెట్టిన శతాబ్దాల నాటి సాంప్రదాయ సిద్ధాంతమైన చాపకూడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు అందరితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజినేయులు మాట్లాడుతూ.. ఆధునిక సామాజిక దృక్పథం ఉన్న మహోన్నతమైన వ్యక్తి అలనాటి పలనాటి మంత్రి బ్రహ్మనాయుడు అని కొనియాడారు. చాపకూడు సిద్ధాంతంతో





సమానత్వాన్ని చాటి , భావి సమాజానికి ఆదర్శంగా నిలిచారన్నారు. అదే సాంప్రదాయాన్ని స్థానిక ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆచరిస్తున్నారు కాబట్టే.., మాచర్ల నియోజకవర్గం ఒక ప్రశాంతమైన వాతావరణంలో పయనిస్తుందని చెప్పారు. అమరావతి, పోలవరం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు పాటుపడుతున్నారని.., నదులు అనుసంధానంతో రాష్ట్రం ప్రగతి పథంలో పరుగులు పెడుతుందని జోష్యం చెప్పారు.

నవ్య సమాజ స్థాపనే చాపకూడు సిద్ధాంతం : ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు

నవ్య సమాజ స్థాపన కోసం ఆనాడు పల్నాటి మంత్రి బ్రహ్మనాయుడు చాపకూడు సిద్ధాంతాన్ని సమాజానికి పరిచయం చేశారని నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు ఉద్ఘాటించారు. కుల, మతాల మధ్య ఏర్పాటు చేసుకున్న గోడలను సమానత్వమననే ఆయుధంతో బద్దలుకొట్టి నవ్య సమాజ స్థాపనకు చాపకూడు సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టారన్నారు. పలనాడుకు పునర్వైభవం తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు.

పాఠ్యపుస్తకాల్లో పలనాడు చరిత్ర ప్రస్ఫుటించాలి : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి


11వ శతాబ్దం నాటి పల్నాటి చరిత్ర భావితరాలకు గుర్తుండేలా విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో పల్నాడు చరిత్ర ప్రస్ఫుటించేలా కూటమి ప్రభుత్వం కృషి చేయాలని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభ్యర్థించారు. మాచర్ల నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని చెప్పుకొచ్చారు. తాగు, సాగు నీటి ప్రాజెక్టులకు వేలకోట్లు వెచ్చించి, పల్నాడు ప్రాంతాన్ని ఆర్థిక ప్రగతి వైపు నడిపించేందుకు కూటమి ప్రభుత్వం బాటలు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఏడు దశాబ్దాల కల వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తి చేసి, లక్ష ఎకరాలకు పైగా సాగునీరు అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు.

ఈ బృహత్తర ప్రాజెక్టుకు త్వరలోనే శంకుస్థాపన జరుగుతుందని ఆయన చెప్పారు. జల్ జీవన్ మిషన్ ద్వారా మాచర్ల పట్టణంలో అమలు చేయనున్న అమృత్ స్కీంకు త్వరలోనే శంకుస్థాపనలు జరుగుతాయని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి కూటమి పార్టీలనాయకులు,కార్యకర్తలుఅధికారులు,వీరాచారవంతులు, నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

## 3వ రోజు ఘనంగా జరిగిన కారంపూడి వీరుల తిరునాళ్ళ మహోత్సవం





**జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 21**

కారంపూడి వీరుల మహోత్సవాలను పురస్కరించుకొని మూడవ రోజు ఉత్సవాల్లో భాగంగా శ్రీ వీర్ల అంకమ్మ తల్లి, శ్రీ చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, పలనాటి బ్రహ్మనాయుడు, కన్నమదాసుల విగ్రహాలకు పూలమాలలు వేసి, అంజలి ఘటించారు. వారిలో మాచర్ల గౌరవ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, టిడిపి యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర బీసీ సంఘ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, జిల్లా ఎస్పీ, డిఎస్పీ, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# అన్ని రంగాల్లో పలనాటి పౌరుషాన్ని చూపాలి..!

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజినేయులు





**జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 21**

అన్ని రంగాల్లో పలనాటి పౌరుషాన్ని చూపాలని ప్రభుత్వ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజినేయులు సూచించారు. కారంపూడి వీరుల మహోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన.., వీరుల ఆలయ ప్రాంగణంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పందాలను ఆయన ప్రారంభించారు. అనంతరం అదే ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మండల కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పందిళ్ళ పల్లె గ్రామంలో అనారోగ్యంతో ఉన్న పలువురిని పరామర్శించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 21**

లక్కిరెడ్డిపల్లి మండలంలోని పందేళ్ళపల్లి గ్రామం, దిన్నమీదపల్లెలో వున్నా టిడిపి నాయకుడు మాజీ సర్పంచ్ మరియు ఎంపీటీసీ రామ్మోహన్ రెడ్డి భార్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెను మరియు కొక్కంటి వారి పల్లె టిడిపి నాయకుడు సిమెంట్ సుబ్బారెడ్డి (బాబు) తండ్రి అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని వారి ఇంటి దగ్గరకు వెళ్లి పరామర్శించిన రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ...ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి యనమల మదన్మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండీ సేపినాయక్, మద్దిరేవుల టిడిపి నాయకుడు బాబుల్ రెడ్డి,మండ్ల రామాంజనేయులు, భాస్కర్ రెడ్డి, మల్లీ, తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, మూగి వెంకటరమణ, రౌతు శివశంకర్, వెంకటరమణ, ఓబులేష్, రమణారెడ్డి ఆదిమూలం గంగయ్య, చింతకుంటపల్లి బాబు, మహమ్మద్, రజాక్, చాంద్ బాషా, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# గ్రామాన్ని అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పనిచేయాలి ఎమ్మెల్యే మద్దిపాటి.


అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 21 ద్వారకాతిరుమల.**

నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెం లో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు శుక్రవారం నల్లజర్ల మండలంలోని 24 పంచాయతీల గ్రామ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు .ప్రతి గ్రామానికి ఆ గ్రామ పార్టీ నాయకులతో అరగంట సమయం కేటాయించి, గ్రామాలకు కావాల్సిన అవసరాలు,అభివృద్ధి పనుల గురించి చర్చించారు.

మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించి,అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని ఇచ్చిన ప్రతి హామీని మీ ద్వారా నెరవేర్చుతన్నారు. నాయకుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్విరామంగా నాయకులతో సమీక్ష సమావేశాలు జరిపారు

# నరసరావుపేట లో ఐఎంఏ, ఏపియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్త్ కార్డుల పంపిణీ

**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, నవంబర్ 21**



నరసరావుపేట పట్టణంలోని ఐఎంఏ బిల్డింగ్ లో ఐఎంఏ మరియు ఏపీయూడబ్ల్యూజే సంయుక్త ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా,ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, ఏపియూడబ్ల్యూజే రాష్ట్రఅధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, ఐ ఎమ్ ఏ అధ్యక్షుడు డా. నాగోతు ప్రకాష్ ,సెక్రటరీ డా.పాలూరి శ్రీనివాసరెడ్డి, డా.గజ్జల బ్రహ్మ రెడ్డి, డా.కృష్ణ కాంత్, డా.కారసాని శ్రీనివాస్ రెడ్డి, డా. కట్టా రమేష్ , డా.మోహన్ శేషు,మాజీ చైర్మన్ నాగవరపు సుబ్బరాయ గుప్తా ,పట్టణ టీడీపీ అధ్యక్షుడు గట్టుపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని జర్నలిస్టులకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఏపియూడబ్ల్యూజే నేతలు పుల్లంశెట్టి నాగరాజు, జగన్ మోహన్ రెడ్డి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు పొలంలో పైపులను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు.



**కుందుర్పి నవంబర్ 21 జనసముద్రం న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ కార్యకర్త అయినటువంటి కౌలు రైతు ఎలుకల నాగేంద్ర సాగు చేస్తున్న మూడున్నర ఎకరాల మొక్కజొన్న పంటకు ఏర్పాటు చేసుకున్న సూక్ష్మ నీటి బిందు పరికరాలను దుండగులు ఒక గ్రామానికి చెందిన వ్యక్తి ధ్వంసం చేసినట్లు బాధితుడు తెలియజేశాడు సుమారు రాత్రి 1:00 సమయంలో దాదాపు నాలుగు నుండి ఐదు మంది దాకా దుండగులు ఈ దుశ్చర్యకు పాల్పడి ఉంటారని బాధితుడు తెలియజేశాడు ఈ విషయాన్ని మండల పరిధిలోని స్థానిక కుందుర్పి పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేయుచున్నట్లు తెలియజేశాడు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే యార్లగడ్డ



**గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్**

నియోజకవర్గంలోనిప్రజలసమస్యలనుపరిష్కరించేందుకు ప్రతి వారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. మండల కేంద్రమైన ఉంగుటూరు గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిలో చిన్నపాటి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.

మిగిలిన వాటిని సంబంధిత అధికారులకు పంపించి చట్ట పరిధిలో వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ప్రజా దర్బార్ లో అర్జీ రూపంలో అందజేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను తమ కార్యాలయ సిబ్బంది ఆన్లైన్ చేసి ప్రతి అర్జీకి నెంబర్ కేటాయిస్తారని ఎప్పటికప్పుడు అర్జీల స్థితిగతులను తెలుసుకుంటారని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో గన్నవరం నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి నాలుగు స్థానాల్లో ఉండటం సంతోషకరమన్నారు.

ప్రతివారం ప్రజాదర్బార్ నిర్వహిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్ర,కార్యదర్శి కుందేటి చంద్రశేఖర్, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చిరుమామిళ్ల సూర్యం, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబురావు, కోనేరు నాని, టిడిపి నాయకులు మేడేపల్లి రమ, అట్లూరిరవికిరణ్,గోగినేనివిష్ణువర్ధన్,మరడపాపారావు , ఈడ్పుగంటి కృష్ణమూర్తి, ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, రాజమన్నార్, తుమ్మల లత, ప్రత్యేక అధికారి షాహిద్ బాబు, తాసిల్దార్ విమల కుమారి, ఎంపీడీవో సత్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంత ఇంటి కల కూటమి ప్రభుత్వంలో సకారం అవుతుంది మార్కెట్ యార్డ్ చైర్మన్ , యస్. ఎం. డి. శఫినాయక్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 21**

లక్కిరెడ్డిపల్లి మండలంలోని మరి చెట్టు వద్ద పూసల కాలనీలో లబ్ధిదారుల నూతన గృహాల దరఖాస్తులను మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎన్ డి సెపినాయక్ ఆధ్వర్యంలో హౌసింగ్ ఏఈ జనార్ధన్ పరిశీలన కార్యక్రమం జరిగింది మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని పేర్కొన్నాడు.

రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లె మండలంలోని అర్హులైన పేదలను గుర్తించి 30వ తేదీ లోపల ఆన్లైన్ చేయాలని అధికారులను ఆదేశించాడు అందరికీ గృహాలను మంజూరు చేసే



కార్యక్రమం చేపడతామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ జనార్ధన్, సచివాలయడిజిటల్ ఇంజనీర్, బాబ్జి చింతకుంటపల్లి



బాబు, మహమ్మద్, రిజ్వాన్, జొన్నల శ్రీనివాసులు, వీరయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# హిందూ దేవాలయాల మధ్యలో చర్చి నిర్మాణం పనులు ఆపాలి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 21**

లక్కిరెడ్డిపల్లి గ్రామంలో అతి పురాతన మైన దేవాలయాల మధ్యలో చర్చి నిర్మాణ పనులు నిలిపివేయాలని హిందూ ధర్మ పరిరక్షణ సంస్థ ప్రతినిధులు అయ్యప్ప గురు స్వాములు బిజెపి సీనియర్ నాయకులు శుక్రవారం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర బాబుకు తాసిల్దార్ క్రాంతి కుమార్ కు పంచాయితీ సెక్రెటరీ సుదర్శనరెడ్డి కి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆంజనేయస్వామి, వేంకటేశ్వరస్వామి,హిందూ స్మశానవాటికలు మధ్యలో చర్చీ ఏర్పాటు చేయడం మంచిది కాదన్నారు ఈ ప్రాంతమంతా హిందువులు ఉన్నారని హిందువులు నివాసం ఉన్నచోట చర్చి ఏర్పాటు చేయడం మంచిది కాదన్నారు మతాల మధ్య చిచ్చు పెట్టకూడదని హిందూ స్మశానవాటికలో




అక్రమముగా క్రిస్టియన్ పద్దతిలో ఏర్పాటుచేసిన సమాధి పై ఉన్న సిలువను తొలగించాలని, అధికారులకు నివేదికలు ఇస్తున్నట్లు వారు తెలిపారు ఏది ఏమైనా హిందువుల స్మశాన వాటిక దేవాలయ మధ్యలో చర్చిలు ఏర్పాటు చేయడం మంచిది కాదని వారు కోరారు ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ



పరిరక్షణ సమితి సభ్యులు యనమల విశ్వనాథ్, , బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విజయభాస్కర్, రమణ(గురుస్వామి)క్రిష్ణ(బీజేపీ)వెంకటప్రసాద్,ఆంజనేయులు,ఆర్ల గంగయ్య,శ్రీరాములు, వెంకటస్వామి, సాయి,రామచంద్ర,గ్రామస్తులుతదితరులుపాల్గొన్నారు

# స్వయంగా సందర్శించండి నిత్యవసర సరుకులు అందించండి జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం




**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ నవంబర్ 22**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ




ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి ఆధ్వర్యంలో 2011 సంవత్సరం నుండి సేవే మార్గం సేవే దైవం మానవత్వం మన అందరిదీ మానవసేవే మాధవసేవ అను నినాదాల పైన జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం ఎంతోమంది ఆకలి తీరుస్తూ అక్కున చేర్చుకుంటున్న ఆశ్రమం దాతలు సందర్శించండి నిత్యవసర సరుకులు అందించండి సహాయం చేయడం అలవాటుగా మార్చుకున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి పక్క వారి ఆకలి తీర్చడమే, పక్కవారికి సహాయం చేయడమే, ఇబ్బందుల్లో ఉన్న కడు పేదరిక కుటుంబాలనుఆదుకోవడంఅలవాటుగా మార్చుకున్న చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామికి అండగా నిలబడి ఆశ్రమం సందర్శించి నిత్యవసర సరుకులు అందించండి మరిన్ని వివరాలకు క్రింది ఫోన్ నెంబర్ ను సంప్రదించండి

9703105755,9030068619,7382868619, 9440883354,8501005384.

# విద్యార్థుల్లో చెస్ ప్రతిభను వెలికి తీయాలి . మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి జనసముద్రం నుంచి నవంబర్ 21**

ఇకోరెన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ బిలో 1800 ఫైడే రేటింగ్ చెస్ టోర్నమెంట్-2025 కు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు.

ఈ నెల 22 నుంచి 24 వరకు విజయవాడలోని మారిస్ స్టెల్లా కళాశాలలోని ఇండోర్ స్టేడియంలో చెస్ టోర్నమెంట్ జరుగనుంది. విద్యార్థుల్లో చెస్ ప్రతిభను వెలికితీయడం, అంతర్జాతీయ స్థాయి పోటీల్లోపోటీచేసేఅవకాశాలను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకమని మంత్రి




మండిపల్లి అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా పాల్గొనే యువ క్రీడాకారులకు తమ పూర్తిసహకారంఅందిస్తామనిమంత్రి హామీ ఇచ్చారు.



ఆంధ్రా చెస్ అసోసియేషన్ & మారిస్ స్టెల్లా కాలేజ్ సంయుక్తంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నాయి.

## సెయింట్. జోసెఫ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య మరియు కంటి పరీక్ష శిబిరాలు నిర్వహణ

### ఉచిత కంటీ పరీక్ష ఆరోగ్య పరీక్షల కోసం శిబిరాన్ని సందర్శించిన జ్ఞానపుర ప్రజలు




జనసముద్రం న్యూస్, నవంబర్22,
జ్ఞానపురం, విశాఖపట్నం,

ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం భాగంగా విశాఖపట్నం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో విశాఖపట్నం ఎన్.ఎస్.ఎస్ యూనిట్, కార్యక్రమ అధికారిణి డా. కె. మాణిక్య కుమారి ఆధ్వర్యంలో 41వ వార్డు ప్రజలందరికీ ఉచిత ఆరోగ్య మరియు కంటి పరీక్ష శిబిరాలను నిర్వహించింది. ఈ శిబిరాలు మెడికోవర్ హాస్పిటల్ మరియు పుష్పగిరి హాస్పిటల్ సహకారంతో కార్పొరేటర్ శ్రీమతి కొడిగుడ్లపూర్ణిమకార్యాలయంలోఏర్పాటుచేయబడ్డాయి. రోగులకు బిపి, షుగర్, రక్త పరీక్ష, కంటి పరీక్ష మరియు ఇసిజి ఉచితంగా పరీక్షించబడ్డాయి. మొత్తం 250 మంది ఈ ఉచిత వైద్య పరీక్షల్లో పాల్గొన్నారు. వారిలో 35 మంది కంటిచూపు సమస్య (క్యాటరాక్ట్) గుర్తించబడినవారికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు అందించేందుకు ఏర్పాట్లు చేయబడ్డాయి.

శిబిరం గురించి ప్రజలకు తెలియజేయడానికి ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు వార్డు వీధుల్లో ప్రచారం నిర్వహించారు.

అలాగే, ఈ సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయనే అవగాహన కల్పించేందుకు కార్పొరేటర్ శ్రీమతి పూర్ణిమ మరియు శ్రీ కె. శ్రీధర్ గారి ఆధ్వర్యంలో జి.వి.ఎం.సి జోనల్ కార్యాలయ సమీపంలో సెబాస్టియన్ కాలనీ, బాబు కాలనీ, జె ఎన్ ఆర్ ఎం కాలనీ, జ్ఞానపురం ప్రాంతాలలో ఆడియో ప్రచారం చేపట్టబడింది. తద్వార చాలమంది ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సేవలందించిన వైద్యుల డా. భాగ్యరాజు, అసిస్టెంట్ కార్డియాలజిస్ట్, మెడికోవర్ హాస్పిటల్, డా. లావణ్య, జనరల్ మెడిసిన్, మెడికోవర్ హాస్పిటల్ మరియు శ్రీ ఎం. ఎస్. ఎల్. రాజు, ఆప్తమాలజీ, పుష్పగిరి హాస్పిటల్. ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు నిరంతరం సేవలందించిన వైద్యులను డాక్టర్ మాణిక్య కుమారి జ్ఞాపికలతో సత్కరించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ ఈ మానవతా కార్యక్రమంలో పాల్గొన్న ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లను అభినందించారు. శ్రీ కుమార్, శ్రీ అభి, రాజేష్, వార్డ్ సభ్యులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వృద్ధులు మహిళలు వికలాంగులు వైద్య శిబిరాన్ని సందర్శించి ప్రయోజనం పొందారు,,

## కారంపూడి లో నేడు అతిరథ మహారథులతో జరుగనున్న కోడిపోరు ఘట్టం..!

జనసముద్రంన్యూస్, కారంపూడి , నవంబర్ 21





పల్నాటి వీరుల మహోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు పలనాటి యుద్ధానికి దారి తీసిన కీలక ఘట్టం కోడిపోరు ఉత్సవంలో పాల్గొన్నందుకు శనివారం అతిరథ మహారథులు తరలివస్తున్నారు.

నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు లు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. విచ్చేస్తున్న అతిథులకు ఉదయం 11 గంటలకు స్థానిక చింతపల్లి అడ్డరోడ్డు నుంచి కూటమి పార్టీల శ్రేణులు ఘన స్వాగతం పలుకుతాయి. అనంతరం సంప్రదాయబద్ధంగా నిర్వహించే కోడిపోరులో వీరు పాల్గొంటారని కమిటీ సభ్యులు తెలిపారు.

## విద్యార్థులకు దేశభక్తి గీతాల స్థానంలో అసభ్య పాటలతో డాన్సులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,
జనసముద్రం న్యూస్ నవంబర్ 21,



మహబూబాబాద్ పట్టణ పరిధిలో స్వాతంత్రోధ్యమ పోరాటంలో ప్రధమ శ్రేణి నాయకుడిగా, విజ్ఞుడైన భారత తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఎనలేని పేరు గడించారు. గొప్ప జాతీయ,

గాంధేయవాదిగా దేశానికి ఆయన అందించిన సేవలకు గుర్తుగా ప్రతీ ఏడాది ఆయన జయంతి నాడు విద్యా దినోత్సవం, మైనార్టీ హక్కుల ఒదినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మైనార్టీస్ గురుకుల పాఠశాలలో ఈనెల 11వ తేదీన జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ హక్కుల దినోవాత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాల పేరిట ఆ స్కూల్ ప్రినిపాల్ శ్రీనివాసరావు కొన్ని సినిమాల్లోని అసభ్య పాటలకు విద్యార్థులతో నృత్యం చేయించడం మహనీయుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ను అవమానించడమే. అలాంటి మహోన్నత వ్యక్తి పుట్టినరోజున విద్యాలయంలో నిర్వహించే కార్యక్రమంలో దేశభక్తి, విద్యాస్ఫూర్తిని నింపే గీతాలను కాకుండా సినిమాల్లోని అసభ్య గీతాలకు విద్యార్థులతో నృత్యాలు చేయించడాన్ని ముస్లిం మైనారిటీ అసోసియేషన్ తీవ్రంగా ఖడిస్తుంది. తప్పు చేసిన ప్రిన్సిపాల్ పై ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి. మా ముస్లిం మైనారిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేయాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మహమ్మద్ వాహెద్, సయ్యద్ రహమాన్ పటేల్, రహీం, అహ్మద్, షేక్ ఇమామ్ పాషా, ఎండి హరిఫ్, పాష తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానం,వికాసం కోసమే విద్య కాకుండా దేశ సౌభాగ్యం కోసం ఉపయోగపడాలి

### మానవత సంస్థ ఆధ్వర్యంలో ఏపీ మోడల్ స్కూల్ నందు నైతిక విలువల కార్యక్రమం...

రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 21

విలువలు లేని విద్య సమాజానికి ఎంత మాత్రం మంచిది కాదన్నారు మానవత సంస్థ చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి,అధ్యక్షులు అంకం జయచంద్ర రెడ్డి,ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చింతం వెంకట్రామి రెడ్డి లు.రాయచోటి మండలం సుండుపల్లి రోడ్డు మార్గంలో నున్న ఏపీ మోడల్ స్కూల్ నందు మానవత సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నైతిక విలువల పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.నైతిక విలువల పై మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థిని,విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ నగదు ప్రోత్సాహక బహుమతులను ప్రిన్సిపాల్ రేఖ,వైఎస్ ప్రిన్సిపాల్ ప్రసన్న కుమార్ తో కలిసి మానవత గౌరవ సలహాదారులు వెంకటరమణ,మాజీ అధ్యక్షులు ఖాదర్ భాష,డైరెక్టర్లు సుదర్శన్ రెడీ, బోజనపు శివరామకృష్ణ,తుపాకుల శివారెడ్డి తో కలిసి




అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవత సంస్థ ప్రతి ఏడాది కొన్ని పాఠశాలలు స్కూల్ లో నైతిక విలువల పై అవగా కల్పించి విద్యార్థులలో విద్యను ప్రోత్సహించేలా వారికి నగదు ప్రోత్సాహకాలనుఅందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు విజ్ఞానం ఒక్కటే బోధిస్తే సరిపోదని, నైతికధర్మాలు,సామాజికబాధ్యతనునేర్పగలగాలన్నారు



.విద్య, విధానం బలహీనంగా ఉంటే దీర్ఘ కాలంలో మొత్తం సమాజమే బలహీనపడుతుందన్నారు.క్రమ శిక్షణతో కూడిన ప్రవర్తన పిల్లలకు అలవాటు పడేలా తల్లిదండ్రులనుఏదో ఒక స్థాయిలో భాగస్వాములుగా చేయాలని కోరారు.ఉపాధ్యాయ,పిల్లల తల్లిదండ్రుల మధ్య సమన్వయం నేడు ఎంతో అవసరం అన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో లబ్ధిదారులు సిఎంఆర్ఎఫ్ చెక్క లనుఅందజేసిన ఎమ్మెల్యే



జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి పట్టణం లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో లబ్ధిదారులు సిఎంఆర్ఎఫ్ చెక్క లను అందజేశారు

ఈ సందర్భంగా వారు మాట్లాడు ఈ చెక్ వల్ల పేద ప్రజలు కు లాభం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు ఎలమినేటి కృష్ణ రెడ్డి బాబు రావు బండాసోమారం మాజీ సర్పంచ్ ననం కృష్ణ చిక్కుల వెంకటేష్ తదితరులు పాల్గున్నారు

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో సత్తా చాటిన ఎక్సలెంట్ విద్యార్థులు.



పినపాక,నవంబర్ 21,జన సముద్రం న్యూస్.

పినపాక మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జనవిజ్ఞాన వేదిక తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పోటీలలో ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.

ఈ పోటీలలో మండలంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో లో ఎక్స్లెంట్ భాష హై స్కూల్ బయ్యారంకు చెందిన విద్యార్థులు త్రీశాంత్, హేమ శ్రీ, శ్రీలేఖ చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి ఔరా అనిపించారు. పోటీలో గెలుపొందిన ఎక్సలెంట్ భాష హై స్కూల్ కు చెందిన విద్యార్థులు పినపాక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే .రమణ చేతుల మీదుగా ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల స్థాయిలో ఇటువంటి చెకుముకి టాలెంట్ టెస్టులను నిర్వహించడం వలన విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించవచ్చని సూచించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ల వలన విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించవచ్చని ఈ టెస్టులు నిర్వహించిన జన విజ్ఞానవేదికతెలంగాణ నిర్వహుకులకు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.చెకుముకి టాలెంట్ పోటీలలో ప్రథమ బహుమతిని పొంది తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులు యాజమాన్యం గర్వించే విధంగా విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారని ఎక్సలెంట్ భాష హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులను ప్రశంసించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు జన విజ్ఞాన వేదిక తెలంగాణ పినపాక మండల కన్వీనర్ బి రాంబాబు పోటీ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## సేంద్రియ కర్బన వ్యవసాయంతో రైతుకు లాభం:- ఎంపీడీవో సంకీర్త్.

పినపాక, నవంబర్ 21,జనసముద్రం న్యూస్.




వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవడానికి ఇటీవల అందుబాటులోకి బయోచార్' వినియోగం వచ్చిందని ఎంపీడీవో సంకీర్త్ తెలిపారు.

శుక్రవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశానుసారం పినపాక మండలంలో 23 గ్రామపంచాయతీల లో డంపింగ్ యార్డ్ ల వద్ద దీనిని తయారు చేస్తున్నట్లు తెలిపారు. బయోచార్ ను కట్టె బొగ్గు అనొచ్చన్నారు. పంట వ్యర్థాలతో రైతులే స్వయంగా దీన్ని తయారు చేసుకొని పొలాల్లో వేసుకోవచ్చన్నారు.

బయో అంటే జీవం అని చార్ (చార్కల్) అంటే బొగ్గు అని బయోచార్ అంటే 'జీవం ఉన్న బొగ్గు' అని వివరించారు.ఇది భూసారానికి ముఖ్యమైనది సేంద్రియ కర్బనం అన్నారు. దీనిని ఉపయోగించటం వల్ల యూరియా కంటే అధిక లాభాలు ఉంటాయని తెలిపారు. పంచాయతీలో తయారుచేసిన బయోచారును రైతులకు అందజేస్తామని తెలిపారు. బయో చార్ పై రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## జిల్లా గ్రంథాలయం సంస్థ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

### ముగింపు పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుంభం..





జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం మరియు నృత్య పోటీలు ఈరోజు జిల్లా కేంద్ర గ్రంథాలయం భువనగిరిలో నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి గారు అధ్యక్షత వహించినారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు శ్రీ బీర్ల ఐలయ్య భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు , జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ ఎం సుధీర్ భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు , వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ బీమా నాయక్ , భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పొత్నాక్ ప్రమోద్ కుమార్ , భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ శ్రీ కూర వెంకటేష్ బిజెపి టౌన్ ప్రెసిడెంట్ రత్నపురం బలరాం , మాజీ గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ శ్రీ పోలిశెట్టి అనిల్ కుమార్ , శ్రీ శెట్టి బాలయ్య , మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ గారు, పోతంశెట్టి వెంకటేశ్వర్లు శ్రీ పింగల్ రెడ్డి , శ్రీ బట్టు చంద్రయ్య , బాలేశ్వర్ గారు, బీబీనగర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీ సత్తి రెడ్డి , వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్ , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీ దర్గాయి హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాల అలంకరణ తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల అయిలయ్య మరియు భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభంఅనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ

గ్రంథాలయాలను తమ నిధులతో అభివృద్ధి చేస్తామని వారంలో రెండు రోజులైనా సెల్ ఫోన్లు పక్కన పెట్టి పుస్తకాలు చదవాలని గ్రంథాలయాలను సందర్శించాలని తెలిపినారు. జిల్లా కలెక్టర్ తమ సందేశంలోఎలక్ట్రానిక్వస్తువులకు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని జిల్లాలోని గ్రంథాలయాలను డిజిటలైజ్ చేయాలని సూచించినారు.

ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయంతో పాటు శాఖ గ్రంథాలయాలు కూడా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. మిగత వారు తమ సందేశాన్ని వినిపించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి గ్రంథాలయ నివేదిక చదివి వినిపించినారు.

ఈ కార్యక్రమంలో అతిధులు వారం రోజులపాటు నిర్వహించినవివిధపోటీలలోగెలుపొందినవిద్యార్థుల కు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేసినారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ పాఠకుల నుండి ఇద్దరిని ఉత్తమ పాఠకులుగా గుర్తించి బహుమతి ప్రధానం చేసినారు. చివరగా వందన సమర్పణ శ్రీ మధుసూదన్ రెడ్డి గ్రంధపాలకులు చేసినారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని గ్రంథాలయ ఉద్యోగులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి మండలంలో ఇటీవలే మరణించిన పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 21

ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన ఇంద్రవెల్లి మండలంలోని పలు కుటుంబాలను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు . ఇంద్రవెల్లి, కేస్లాపూర్ నాగోబా మాజీ దేవాలయ చైర్మెన్ మెస్రం నాగు , మరియు రమాబాయ్ ,ప్రభుదాస్ ఇంటికి వెళ్ళి వారి కుటుంబసభ్యులకు దైర్యం చెప్పారు , చనిపోయిన వారి ఆత్మ శాంతి చేకూర్చాలని వారికి నివాళి అర్పించారు,

ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు ఇంద్రవెల్లి మండల కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# నవజాత శిశువుల సంరక్షణ పైన తల్లులకు అవగాహన కల్పించాలి- డాక్టర్ రవి రాథోడ్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్.21




మహబూబాబాద్ జిల్లా జనరల్ హాస్పిటల్, భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆద్వర్యం లో నవంబర్ 15 నుండి 21 వరకు నవజాత శిశువుల ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను ఒక ముఖ్యమైన ప్రాధాన్యత అంశంగా బలోపేతం చేయడానికి అత్యున్నత స్థాయిలో దాని నిబద్ధతను పునరుద్ఘాటించడానికి జాతీయ నవజాత శిశువుల వారోత్సవాన్ని నిర్వహిస్తోందని జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు.

జిల్లా జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్ నందు జరిగిన జాతీయ నవజాత శిశువుల వారోత్సవాల ముగింపు సమావేశమునకు ఆయన ముఖ్య అతిధి గా హాజరై మాట్లాడుతూ నవజాత శిశువులను ఎప్పుడు వెచ్చగా వుండేలా చూడాలని దీని కొరకు కంగారూ మదర్ కేర్ పద్ధతి అవలంభించాలని, శిశువులకు క్రమం తప్పకుండ టీకాలు ఇప్పించాలని ఆయన తెలిపారు.

జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రసవం జరుగగానే మొదటి అరగంటలోనే శిశువుకు ముర్రు పాలు పట్టించడం మూలంగా అందులో వుండే కొలెస్ట్రామ్ శిశువుని ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా కాపాడుతాయని పేరుకొన్నారు.

ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ 2014లో, నవజాత శిశువులు, చనిపోయిన శిశువుల మరణాలను నివారించగల మరణాలను తొలగించే దిశగా గ్లోబల్ ప్రతీ నవజాత శిశువుల కార్యాచరణ ప్రణాళికతో సమలేఖనం చేస్తూ, భారత దేశం నవజాత శిశువుల కార్యాచరణ ప్రణాళిక ( ఐ ఎన్ ఏ పి )ను ప్రారంభించిన మొదటి దేశంగా భారతదేశం నిలిచిందని పెరుకొంటూ

ఈ సంవత్సరం జాతీయ నవజాత శిశువుల వారోత్సవం యొక్క థీమ్ నవజాత శిశువు భద్రత: ప్రతి స్పర్శ, ప్రతిసారీ, ప్రతి శిశువు" అని పిల్లల మనుగడ మరియు అభివృద్ధికి నవజాత శిశువు సంరక్షణ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం దీని ముఖ్య వుద్దేశమని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమం లో జిల్లా జనరల్ హాస్పిటల్, పిడియాట్రిక్ హెచ్ఓడి డాక్టర్ ఆయెషా, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ లక్ష్మి నారాయణ, చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్లు కరుణాకర్, స్వామి, శ్రీనాథ్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెచ్ఈఓ లు రామకృష్ణ, స్వామి, నర్సమ్మ, ఎస్ఎన్యూ సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి శ్రీనివాసరెడ్డి విధేయుడు, భట్టి విక్రమార్క గెలుపులో కీలక భూమిక పోషించిన నాయకుడు, డాక్టర్ కోట రాంబాబు.





జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..

విస్తృత పరిచయాలు ఉండి పేద మధ్యతరగతి ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ పది సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా పరిచయాలను పెంచుకుంటూ ప్రజల తలలో నాలుకలా వుంటూ వున్న నాయకుడు. జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఉన్న ప్రముఖ డాక్టర్ ఖమ్మం జిల్లాలో ఎస్సీ లకు రిజర్వ్ అయిన రెండు నియోజకవర్గాల ను కాంగ్రెస్ పార్టీ మాలలకే ఎమ్మెల్యేలుగా అవకాశం కల్పించింది మాదిగలను విస్మరించింది అనే అపనింద బలంగా ఉన్న నేపథ్యంలో త్వరలో

రానున్న స్తానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఇలా ప్రాతినిధ్యం ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు అని కొన్ని సామాజిక వర్గాలకే కొమ్ము కాసే ప్రభుత్వం కాదని సామాజిక న్యాయానికి కట్టుబడి వుంటుంది అని నిరూపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అనాది కాలంగా కాంగ్రెస్ పార్టీ మాదిగలను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తుంది అనే అపప్రథను తొలగించుకోవాలన్న పార్టీ కోసం తనకు అవకాశం ఇవ్వకపోయినా ఇచ్చిన నాయకుని గెలుపు కోసం కృషి చేసిన నాయకుడు లిడాక్టర్ కోట రాంబాబుకి అవకాశం ఇవ్వడం ద్వారా వీటన్నింటికీ ఒకేసారి చెక్ పెట్టినట్లు అవుతుంది. కాబట్టి రాష్ట్ర నాయకత్వం బలంగా విశ్వసిస్తున్నట్లుగా తెలియవచ్చింది....

# ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన జన్నారం మండల ముదిరాజులు :-పోరాటాల ద్వారానే హక్కుల సాధన

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 21




పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న సూక్తిని ముదిరాజులు పుణికిపుచ్చుకోవాలని ఉద్యమాల ద్వారానే హక్కుల సాధన జరుగుతుందని జన్నారం మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో స్పష్టం చేశారు. శుక్రవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవ, ముదిరాజ్ మహాసభ సంఘ ఏర్పడి 11 వసంతాల పురస్కరించుకొన జెండా ఆవిష్కరించారు. జాతి ఉపాధి పండ్ల తోటలు, కూరగాయల సాగు, వ్యవసాయంపై జీవనం సాగుతుందని పెద్ద సంఖ్యలో చేపల పెంపకం జరుగుతుందని ఈ క్రమంలోని ముదిరాజ్ మహాసభ వారికి చేయూత అందించేందుకు వివిధ కార్యక్రమాలను తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లో ముదిరాజులకు స్థానం కలిగేలా ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపాలని వారు పేర్కొన్నారు, ప్రధాన బి సి డి నుండి ఏలోకి మార్చాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ మహా సంఘం తరపున ప్రభుత్వాల సానుకూలత రాణి పక్షంలో ఉద్యమ బాట పట్టనున్నట్లు వారు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జన్నారం ముదిరాజ్ మండల అధ్యక్షుడు దండదని శ్రీధర్, మండల సలహాదారు ఐలవేణి నరసయ్య, గౌరవ అధ్యక్షుడు దండవేణి చంద్రమౌళి, సింగ సాని రమేష్, అట్టెం రవి, ముదేల్ల అరుణ్, గుర్రపు లక్ష్మణ్, గణేష్, రవి, ముదిరాజులు పాల్గొన్నారు.

# అపోలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్





జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి గద్దల//కళ్యాణ్....

మధుర మెయిన్ రోడ్ లోని అపోలో మెడికల్ షాపు నందు ఈరోజు ఉదయం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా మధిర టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా మరియు మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి హాజరైనారు.

అపోలో మెడికల్స్ వారు ఏర్పాటు చేసిన ఈ ఉచిత శిబిరంలో మధిరవాసులు అత్యధికంగా పాల్గొని ఉచిత సేవలు వినియోగించుకోవడం జరిగింది. అంతేకాకుండా అపోలో వారి రకరకాల ఉత్పత్తులు డిస్కౌంట్ ధరలకు విక్రయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అపోలో మేనేజర్ రవీంద్ర రెడ్డి గారు మరియు ఎగ్జిక్యూటివ్ మురళి మరియు తెలంగాణ క్యాంప్ ఇంచార్జి అనురాగ్ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అపోలో మెడికల్ 24/7 మెడిసిన్స్ అందుబాటులో ఉంటాయని డిస్కౌంట్ కూడా అందిస్తున్నామని మధిర పరిసర ప్రాంత ప్రజలు

ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాల్సిందిగా కోరడం జరిగింది.

# మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం




మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్.21

మహబూబాబాద్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీలో భాగంగా శుక్రవారం మహబూబాద్ జిల్లా కేంద్రంలోని కంబాల చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి ముఖ్య అతిథిగా పాల్గొని చేప పిల్లల పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 17 చెరువులో గాను ఇప్పటికే కొన్ని కబ్జాదారుల కోరల్లో ఉన్నటువంటి వాటిని విడిపించి ఎఫ్ టి ఎల్ ఏర్పాటు చేసి బఫర్ జోన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

చెరువు శిఖాలలో ఎలాంటి నిర్మాణాలను ఇతరులు చేయకూడదని సభాముఖంగా కబ్జాదారులను హెచ్చరించారు.

మా ప్రభుత్వం నాణ్యమైన చేపపిల్లను పంపిణీ చేస్తున్నదని అట్టి చేపలతో మత్యకారులు అభివృద్ధి బాటలో పయనించాలని వారు కోరారు ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే ప్రారంభమైన చేప పిల్లల పంపిణీ కార్యక్రమం రెండు నియోజకవర్గాల్లో విజయవంతంగా పోయడం జరుగుతుందని నాణ్యమైన చేప పిల్లలు కొలత సరి చూసుకునే మేము ఈ చెరువులలో వదలడం జరుగుతుందని వారు చెప్పారు.

ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, చీఫ్ ప్రమోటార్ శ్రీ కొత్తూరు రమేష్ మాట్లాడుతూ 350 చెరువులు, 72 సొసైటీలు,4099 మంది సభ్యులు ఉన్నటువంటి మహాబూబాబాద్ నియోజక వర్గములో నేటి నుంచి ప్రారంభమైన ఉచిత చేప పిల్లల పంపిణి కార్యక్రమం సజావుగా జరగాలని సొసైటీ అధ్యక్షులు సభ్యులు చెరువు దగ్గరకు వచ్చినటువంటి చేప పిల్లలను సరిచూసుకొని కొలత ప్రకారం లెక్క ప్రకారం తీసుకొని చెరువులలో పోసుకోవాల్సిందిగా కోరారు. ఉచిత చేప పిల్లలు పోసుకొని అభివృద్ధి బాటలోప్రయాణించాలని ప్రభుత్వము మత్స్యకారుల కోసం ఒక ప్రత్యేకమైన కార్యక్రమం మత్స్యకారుల కొరకే ప్రవేశపెట్టింది అట్టి పథకాన్ని మత్యకారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ దామేర శ్రీనివాస్, సంఘ అధ్యక్షులు సింగాని అశోక్, కార్యదర్శి పిల్లి దశరథ నడిగడ్డ సంఘ అధ్యక్షులు అనుమతులు గడ్డ సంఘ అధ్యక్షులు గంగపుత్ర సంఘల అధ్యక్షులు నడిగడ్డ అధ్యక్షులు కొప్పు వీరయ్య సెక్రెటరీ కోళ్ల నాగరాజు కోశాధికారి ఐలయ్య హనుమంతుని గడ్డ అధ్యక్షులు గుర్రం వెంకన్న సెక్రెటరీ ఉత్సవ బాలకృష్ణ కోశాధికారి తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థులు చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం , పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ





జనసముద్రం న్యూస్ నవంబర్.21

ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్య అభ్యసిస్తున్న వైద్య విద్యార్థులు చదువుకునేందుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల పరిచయ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సులేమాన్ లతో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించి నిష్ణాతులైన అధ్యాపకుల ద్వారా విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.

విద్యార్థుల అవసరమేరకు ఎం.పి. లాడ్స్ నిధుల నుండి బస్సు సర్వీసు కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు క్రీడలకు సంబంధించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థులు ఏకాగ్రతతో ఇష్టపడి చదివి మంచిర్యాల జిల్లాపేరునురాష్ట్రంలోనే కాకుండా జాతీయస్థాయిలో వినిపించాలని తెలిపారు. తన తండ్రి, అక్క కూడా వైద్య విద్య అభ్యసించారని, విద్యార్థులు వైద్య రంగాన్ని ఎంపిక చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. వైద్య విద్య పూర్తి చేసుకుని సమాజంలో ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఇటీవల కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి జల సంరక్షణ పురస్కారాలలో మంచిర్యాల జిల్లాలో జాతీయస్థాయిలో నిలబెట్టి జిల్లా కలెక్టర్ అవార్డు తీసుకోవడంఅభినందనీయమని,విద్యార్థులుస్ఫూర్తిగా తీసుకొని ఏకాగ్రతతో చదివి మంచిర్యాల జిల్లా పేరునుజాతీయస్థాయిలోనిలపాలని ఆకాంక్షించారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులుతుదిదశకుచేరుకున్నాయని,వైద్యవిద్యార్థులకు అవసరమైన సదుపాయాలను సమకూర్చడం జరిగిందని తెలిపారు.

32 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 250 కోట్ల రూపాయలుఖర్చుచేసినిర్మాణంచేపట్టడంజరిగిందని, వైద్య కళాశాలకు అనుబంధంగా చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు 2 నెలలలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని లక్షెట్టిపేట,చెన్నూర్,బెల్లంపల్లిప్రాంతాలలోసామాజిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిబ్బందిపై అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు తప్పవు:-జిల్లా కలెక్టర్ హైమావతి

జనసముద్రం న్యూస్, నవంబర్ 21
కోహెడ, : (కోహెడ ప్రసాదరావు)





సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు తప్పవనిజిల్లా కలెక్టర్ కె హైమావతి హెచ్చరించారు. సిద్దిపేట రూరల్ మండలం చింతమడక ంగ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఫార్మాసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, జూనియర్ అసిస్టెంట్ మాత్రమే విధులకు హాజరు. మెడికల్ ఆఫీసర్ తో సహా మిగతా వారందరూ గైర్హాజరు పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ ఆఫీసర్ కె. మంజుల సెలవులో ఉన్నట్లు సిబ్బంది తెలపగా డిఎంఅండ్ఎచ్ఓ కీ ఫోన్ చేసి అనుమతి తీసుకున్నారా అని ఆరా తీసి అనుమతి లేనిదే సెలవు తీసుకుని ఇష్టానుసారంగా సమయ వేళలు పాటించకున్న, విధులు సక్రమంగా నిర్వహించనీ ప్రతి ఒక్క అధికారి జీతం లో కోత విధించడం తో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నీరు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం ప్రభుత్వం మంచి భవనం, వైద్య పరికరాలు, స్టాఫ్ ను అందజేస్తుందని సిబ్బందికి తెలిపారు.

అనంతరం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూర్ గ్రామంలోనీ (ఐకెపి) వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియనుజిల్లాకలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోజు వారిగా లోడ్ కాగానే ట్రక్ షిట్ జెనరేట్ చెయ్యాలని రైతులకు పే మెంట్ లో జాప్యం కాకుండా చూసుకోవాలని సెంటర్ సిబ్బంది నీ ఆదేశించారు. ఇక్కడ లోడ్ చేసిన ధాన్యం అన్నదాత మిల్- గాడిచర్ల పల్లి, లక్ష్మీ నర్సింహ మిల్- పుల్లూరు లోని మిల్లులకు పంపిస్తున్నట్లు సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. సెంటర్ లో అన్ని సౌకర్యాలు ఉండాలని తేమశాతం రాగానే గన్నిలలో నింపి వెంటనేలోడ్చెయ్యాలనిసెంటర్సిబ్బందినిఆదేశించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున టార్పలిన్కవర్లుకప్పుకోవాలనిరైతులకు సూచించారు

# (1)రిలే దీక్షల కొరకు అనుమతి ఇవ్వండి(2), జైపూర్ ఎసిపి, సిఐ ,కి వినతి పత్రం అందజేసిన సింగరేణి అధికారులు,

జనసముద్రం న్యూస్ , నవంబర్ 21
మంచిర్యాల జిల్లా ప్రతినిధి:




జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారుల సంఘం (సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్) అధ్యక్షులు శ్రీ డి పంతులా గారు మరియు ఇతర సభ్యులు పీఆర్పీ బకాయిలను చెల్లించాలని కోరుతూ, సిఎంఓఎఐ, సింగరేణి బ్రాంచ్ తీసుకున్న నిర్ణయానుసారం తేది 24/11/2025 నుండి 30/11/2025 చేయబోయే రిలే నిరాహార దీక్ష గురించి అనుమతిని కోరుతూ శ్రీ వెంకటేశ్వర్లు, ఎ.సి.పి, జైపూర్ గారికి మరియు శ్రీ నవీన్ కుమార్, సి ఐ, జైపూర్ గార్లకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.

సింగరేణి యాజమాన్యం అధికారులకు 2022-23 మరియు 2023-24 ఆర్థిక సంవత్సరాలకు రావాల్సిన పీఆర్పీబకాయిలను వెంటనే చెల్లించాలని కోరడం జరిగింది. తేది 24/11/2025 లోపు పీఆర్పీ బకాయిలను చెల్లించడం గురించి స్పష్టమైన నిర్ణయంవెలువడనిపక్షములో మాత్రమే సిఎంఓఎఐ, సింగరేణి బ్రాంచ్ తీసుకున్న నిర్ణయానుసారం తేది 24/11/2025 నుండి 30/11/2025 వరకు రిలే నిరాహారదీక్షచేయడంజరుగుతుందనితెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ శ్రీ డి పంతులా , సెక్రటరీ శ్రీ సంతోష్ కుమార్ గారు, వైస్ ప్రెసిడెంట్1 శ్రీ జనగామ శ్రీనివాస్ , జాయింట్ సెక్రటరీ శ్రీ రమేష్ ,జాయింట్సెక్రటరీ శ్రీమతి శ్యామల , పాల్గొన్నారు.

## నిరుపేద అంత్యక్రియలకు చేయూత అందించిన గ్రామస్తులు



**జన సముద్రం న్యూస్, కోహెడ, నవంబర్ 21: (కోహెడ ప్రసాదరావు)**

నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి మృతి చెందడంతోఅంత్యక్రియలకుచేయూతనందించి మానవత్వం చాటుకున్న సంఘటన ఇది. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కూరెల్ల గ్రామం లో దండోరా చాటింపు వేసే చిట్యాల ఎల్లయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఈయన అంత్యక్రియలకు గాను ఇదే గ్రామానికి చెందిన మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు, బి ఆర్ ఎస్ నాయకులు తిప్పారపు శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పలువురు గ్రామస్తులు చందాలు ప్రోగు చేసి సుమారు 30 వేల రూపాయలను అందించారు. గ్రామంలో దండోరా వేసే చిట్యాల ఎల్లయ్య ఆప్యాయతగా, మర్యాదపూర్వకంగా పలకరిస్తూ, అందరితో కలుపుగోలుగా ఉండే ఈయన మృతి చెందడం పట్ల గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. అంత్యక్రియలకు పేదరికం భారం కాకుండా ఉండేందుకు ఆ కుటుంబానికి ఆర్థికంగా సహాయపడటం పట్ల గ్రామస్తులను పలువురు అభినందిస్తున్నారు.

## ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.21)జనసముద్రం న్యూస్**

ఆలేరు పట్టణంలో బీజని మధు ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఆస్థాన హజరత్ సయ్యద్ బదియోద్దీన్ పీర్ జిందాషా మదర్ సాహెబ్ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.ఈ ఉత్సవాల్లో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్,మైనార్టీ నాయకులు ఎండి ఫయాజ్,గంగాధర్,సుధీర్,చిమ్మి శివమల్లు,టీంకు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం మండల కమిటీ సభ్యుల, శాఖ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం.



**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, నవంబర్ 21:**

సిపిఎం బోనకల్ మండల కమిటీ సభ్యుల, శాఖ కార్యదర్శిల సమావేశాన్ని శుక్రవారం బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు నందు బోనకల్ మండల ఐద్వా కార్యదర్శి జొన్నలగడ్డ సునీత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఆహ్వానితులుగా పార్టీ మాజీ రాష్ట్రకమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు , పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పొన్నం మాట్లాడుతూ ప్రపంచంలో పేదరికం లేని దేశంగా చైనాను ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని, భారతదేశంలో కేరళ రాష్ట్రం అతి పేదరికం నుండి బయటపడిందని, ఇటు చైనా దేశం గాని, అటు కేరళ రాష్ట్రం గాని కమ్యూనిస్టు పాలకుల చేతిలో ఉండుటవలన ఈ విజయం సాధించగలిగారని, ప్రపంచంలోనీ ఇతర దేశాలు, మన దేశంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చైనాను, కేరళ ను ఆదర్శంగా తీసుకొని ప్రపంచం నుండి పేదరికాన్ని ప్రపంచం నుండి పారద్రోలాలని సూచించారు. పాతర్లపాడు లో జరిగిన సామినేని రామారావు హత్య దోషులను పోలీసులు వెంటనే పట్టుకొని రాష్ట్ర ప్రభుత్వ నిజాయితీని నిరూపించుకోవాలని లేనిచో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామనీ హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, గుగులోతు నరేష్, చిట్టిమోదు నాగేశ్వరరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, నిమ్మల రామారావు, కూచిపూడి మురళి, సత్తు వీరబాబు, శాఖ కార్యదర్శులు ఉప్పర శ్రీను, బోయినపల్లి పున్నయ్య, బండి శ్రీను, కొంగర భూషయ్య, మంద వీరభద్రం, మంద నాగరాజు, గుడ్డూరు వెంకట నరసయ్య, కోట కాటయ్య, మచ్చ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో అన్ని రంగాలలో రాణించాలి





**జనసముద్రం న్యూస్ కడ్తాల్ ( నవంబర్ 21) రంగారెడ్డి**

నూతనంగా ఏర్పాటు చేసిన కిరాణా షాపును ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా ప్రస్తుతం చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులు తల్లిదండ్రులపై ఆధారపడకుండా తమ కాళ్లపై నిలబడి స్వయంకృషితో తమకు నచ్చిన రంగాలలో రాణించాలని డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండలంలోని మిల్క్ చిల్లింగ్ సెంటర్ ఆవరణలో ఉన్న కాంప్లెక్స్ లో యాదయ్య కుమారుడు రాము ఏర్పాటు చేసుకున్న కిరాణా షాపు, వెజిటేబుల్ మార్కెట్ ను ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న యువత మాదక ద్రవ్యాలకు, వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు.

యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలని అన్నారు. అనంతరం రాము కుటుంబ సభ్యులను వెంకటేష్ గుప్తా శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్, సిద్ధిగారి సురేష్, సిద్ది గారి దాసు, శ్యాంసుందర్ గౌడ్, నాగార్జున, రాయకంటి సురేష్, జగదీష్ గౌడ్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు వి వీరేందర్ గుప్తా, సాయి గుప్తా, రవి గుప్తా, సురేష్, మైనార్టీ సెల్ నాయకుడు షఫీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ని కలిసి న జగిత్యాల ఎమ్మెల్యే



**జగిత్యాల నవంబర్ 21 జనసముద్రం జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కార్యాలయం లో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గ పరిధిలో పొలాస,కండ్ల పల్లి,చల్ గల్,మోతే చెరువుల మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని కోరారు,జగిత్యాల పట్టణంలో గీతా విద్యాలయం స్కూల్ లీజు 50 సంవత్సరాలు పూర్తి అయింది అని పాఠశాల మరియు హాస్టల్ ఉన్నందున లీజు పొడిగించాలని కోరారు,చల్గల్ వాళంతరి లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు 25 ఎకరాలు,మినీ స్టేడియం కోసం 10 ఎకరాలు,కేంద్రీయ విద్యాలయం కోసం 5 ఎకరాలు కేటాయించాలని కోరారు ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి ఉన్నత అధికారులతో మాట్లాడి అతి త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- టీ.డబ్ల్యూ.జే.ఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం
- ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చిన అడిషనల్ కలెక్టర్ టి.శ్రీనివాసరెడ్డి



**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, నవంబర్ 21:**

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీ.డబ్ల్యూ.జే.ఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఉదయం అడిషనల్ కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డిని టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధి బృందం కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో పాత పద్ధతిలో ఇండ్ల స్థలాలు వచ్చే అవకాశం లేనందున ప్రభుత్వం కొత్త నియమ నిబంధనలు రూపొందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. జిల్లా కేంద్రమైన ఖమ్మంలో గత ప్రభుత్వం స్థలం కేటాయించిందని గుర్తు చేస్తూ కొత్త నిబంధనలతో జిల్లా కేంద్రమైన ఖమ్మంతో పాటు అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులు హైదరాబాద్ లోని నిమ్స్ మినహా ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులు గౌరవించడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇచ్చేందుకు కొత్త నిబంధనలు రూపొందిస్తున్నందున వాటిని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని, కాంట్రిబ్యూషన్ కూడా ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేశారు. ఏడాదిన్నరగా పాత అక్రిడిటేషన్లకే స్టిక్కర్లు వేసి కొనసాగిస్తున్నారని దీంతో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా అక్రిడిటేషన్ల కమిటీలు ఏర్పాటు చేసి వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్తగా అక్రిడిటేషన్లను అందించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పోలీసు, రెవెన్యూ, సమాచార, జీఎడి శాఖలతో కలిపి హైపవర్ కమిటీలను నియమించాలని కోరారు. కార్మిక శాఖలో ఉన్న త్రైపాక్షిక కమిటీలను ప్రకటించి సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా కలం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సాతుపాటి రామయ్య, బోయినపల్లి అంజయ్య, నాయకులు కందికొండ శ్రీనివాస్, చేబ్రోలు నారాయణ, కె.శ్రీనివాస్, ఋషి, షరీఫ్, మందా సత్యానందం పాల్గొన్నారు.

## అదనంగా జి.పి.ఓ (గ్రామ పంచాయతీ కార్యదర్శి) లను నియమించలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం..



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి పట్టణ తహసిల్దార్ కార్యాలయంలో అదనంగా జి.పి.ఓ (గ్రామ పంచాయతీ కార్యదర్శి) లను నియమించలని జిల్లా కలెక్టర్ గారిని కోరిన మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ లయిక్ అహ్మద్ భువనగిరి పట్టణ తహసిల్దార్ కార్యాలయంలో జి.పి.ఓ (గ్రామ పంచాయతీ కార్యదర్శి)ఒక్కడే ఉండడం వల్ల పట్టణ ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందని మునిసిపల్ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ లయిక్ అహ్మద్ అన్నారు.

గతంలో వి.ఆర్.ఓ వ్యవస్థ ఉన్నప్పుడు ముగ్గురు వీఆర్వోలు ఉండేవారని అన్నారు ఇప్పుడు పెరిగిన వార్డులను దృష్టిలో పెట్టుకొని ఇంకొక ఇద్దరూ జి.పి.ఓ లను నియమించాలని వారు జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఇట్టి విషయం పై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని సాధ్యమైనంత త్వరగా అదనంగా జి.పి.ఓ లను నియమించడం జరుగుతుందని వారు తెలిపరని అన్నారు.

## మహబూబాబాద్ జిల్లా ఎస్పి . సుధీర్ రాంనాథ్ కేకన్ బదిలీ జిల్లా కు ఎస్పీ గా బదిలీపై రానున్న ములుగు ఎస్పీ శబరీష్..



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 21**

మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పీగా శబరీష్..ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది గతంలో శబరీష్ ములుగు జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తూ బదలీల భాగంగా మహబూబాబాద్ జిల్లాకు వచ్చారు ప్రస్తుతం పనిచేస్తున్న జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ములుగు జిల్లాకు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు

## చర్లపల్లి డివిజన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.21)జనసముద్రం న్యూస్**

చర్లపల్లి డివిజన్‌లోని నాగార్జున కాలనీ రహదారి సంఖ్య 2లో 500 మీటర్ల సీసీ రోడ్ పనులను పరిశీలించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకాలనీలోరహదారి సమస్యలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది.

ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు,మెరుగైన మౌలిక వసతులు అందించడం ప్రధాన లక్ష్యమని చెప్పింది.నాగార్జున కాలనీ అభివృద్ధి దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు అని, భవిష్యత్తులో మరిన్ని పనులు చేపడతామని వెల్లడించింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు యావపురం రవి,ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రెడ్డి,సభ్యులు గోపాల్ యాదవ్,శ్రీశైలం,సాదిక్,సాయి వివేక్,రాములు యాదవ్,రామబ్రహ్మం,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి , రోష్ని జైస్వాల్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ యూవజన కార్యవర్గ సమావేశం




**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 21**

నిర్మల్ జిల్లా కేంద్రం మారుతి ఇన్ కన్వెన్షన్ లో జిల్లా అధ్యక్షుడు సమరసింహా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యవర్గ సమావేశానికి , రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి , ఇంచార్జి రోష్ని జైస్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు . జిల్లా లోని అన్ని నియోజకవర్గాల్లో యువ నాయకులను బలోపేతం చేస్తాం , స్థానిక ఎన్నికల్లో 20% సిట్లు యూత్ కాంగ్రెస్ నాయకులకు ఇప్పించే బాధ్యత నాది , ప్రతి ఒక్కరు పార్టీ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన అన్నారు .

ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్ష , ఉపాధ్యక్షులు ఆత్రం రాహుల్ , అరకిల్ల పరమేశ్వర్ రావ్, జిల్లా సెక్రటరీ అజ్మత్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్లు నాణేష్, షాకిర్ అలీ , మండల అధ్యక్షులు శ్రీను , గణేష్, రాజ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ యూత్ నాయకులు,మాదిరే వినోద్ భౌతిక గయానికి పూలమాల వేసి నివాళిర్పించినరు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి మండలం అనంతరం గ్రామం బి ఆర్ఎస్ యూత్ నాయకులు,మాదిరే వినోద్ చనిపోవడం జరిగింది వారి భౌతిక గయానికి పూలమాల వేసి నివాళిర్పించినరు.భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ భువనగిరి మండల మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు , మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్ మాజీ సర్పంచ్ చిన్న మల్లికార్జున్, బి ఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ మీనారెడ్డి. ప్రభాకర్ రెడ్డి,బాలరాజు యాదవ్. మాజీ సర్పంచ్ పల్లెపాటి హరిబాబు.. పల్లెపాటి రవి (కొండలు). శివ. తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ తహాశీల్దార్ కార్యాలయంలో అదనంగా జి.పి.ఓ లను నియమించాలి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్ మహమ్మద్ లయిక్ అహ్మద్



**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.21)జనసముద్రం న్యూస్**

భువనగిరి పట్టణ తహాశీల్దార్ కార్యాలయంలో జి.పి.ఓ (గ్రామ పంచాయతీ కార్యదర్శి)ఒక్కడే ఉండడం వల్ల పట్టణ ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందని మునిసిపల్ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ లయిక్ అహ్మద్ అన్నారు.

గతంలో వి.ఆర్.ఓ వ్యవస్థ ఉన్నప్పుడు ముగ్గురు వీఆర్వోలు ఉండేవారని అన్నారు.ఇప్పుడు పెరిగిన వార్డులను దృష్టిలో పెట్టుకొని ఇంకొక ఇద్దరూ జి.పి.ఓ లను నియమించాలని వారు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఇట్టి విషయం పై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని,సాధ్యమైనంత త్వరగా అదనంగా జి.పి.ఓ లను నియమించడం జరుగుతుందని వారు తెలిపరని అన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram